ప్రజాశక్తి
శుక్రవారం 17 ఫిబ్రవరి 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఆకలేస్తోంది..

- కాలేజీ గేటు వద్ద విలపించిన విద్యార్థినులు
- అర్ధాకలితో అల్లాడుతున్న బాలికలు
- వార్డెన్ కులం పేరుతో ఇబ్బందులు పెడుతోందని ఆవేదన
- పరిశీలించిన తహశీల్దార్, ఎంపిడిఒ
- హాస్టల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

విచారణ నిర్వహిస్తున్న అధికారులు

'ఆలకేస్తోంది.. అన్నం పెట్టండి..' ఇది యాచకుల వేదన కాదు.. విద్యార్థినులు కళాశాల గేటు వద్ద కన్నీళ్లతో పెట్టుకున్న నివేదన.. నిత్యం అర్ధాకలితో అల్లాడుతున్న బాలికల ఆవేదన.. శింగరాయకొండ గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ కాలేజీ గేటు వద్ద విద్యార్థినుల దుస్థితిని చూసి చలించిన అధ్యాపకులు వారికి అల్పాహారం ఏర్పాటుచేశారు. తహశీల్దార్, ఎంపిడిఒ హుటాహుటిన వచ్చి.. బాలికల సమస్యలు తెలుసుకున్నారు.

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ కాలేజీ బాలికల హాస్టల్ మూలగుంట పాడులోని ఓ అద్దె నివాసంలో ఉంది. ఈ కాలేజీ బాలికల హాస్టల్‌లో కేవలం 9 మంది విద్యార్థినులు ఉన్నప్పటికీ ఆ విద్యార్థులకు సరిగ్గా భోజనం పెట్టడం లేదు. కడుపునిండా తిన్న రోజే లేదని విద్యార్థులు విలపిస్తున్నారు. కళాశాల గేటు వద్ద 'ఆకలి' అంటూ ఆవేదన చెందుతున్న విద్యార్థులకు కళాశాల అధ్యాపకులు రాజశేఖర్, కోటేశ్వరరావు, మాధవ, వేణు అల్పాహారం ఏర్పాటుచేశారు. బాలికలకు అన్నం ఎందుకు పెట్టడం లేదని వార్డెన్‌ను నిలదీశారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ సిహెచ్.ఉషా, మండల అభివృద్ధి అధికారి షేక్ జమీఉల్లా విద్యార్థుల వద్దకు వచ్చి.. మాట్లాడారు. భోజనం లేదని, వసతులు కూడా సరిగ్గా లేవని, హాస్టల్ వార్డెన్ ▶ 2లో

ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ

- ఎన్నికల బాధ్యతల్లో నోడల్ అధికారుల నియామయం
- నామినేషన్ల ప్రక్రియ మొదలు..
- చిత్తూరులో స్వీకరణకు ఏర్పాట్లు

ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేస్తున్న రిటర్నింగ్ అధికారి, చిత్తూరు జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ మొదలైంది. గురువారం నాడు ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ హరిహరనారాయన్ ఇందుకు ఎన్నికల అధికారిగా ఉంటారు. నోటిఫికేషన్ జారీ చేసిన మరుక్షణం నుంచే నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభమైనట్లే.. జిల్లాల్లోనూ అధికారులు అన్ని ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఓటర్ల జాబితాలను సిద్ధం చేశారు. పోలింగు కేంద్రాలు, శిక్షణలు వంటి అంశాలపై దృష్టి సారించారు. ఎన్నికల విధుల్లో ఉండే నోడల్ అధికారులను కలెక్టర్ దినేష్‌కుమార్ నియమించారు. వారిలో సమీక్ష కూడా నిర్వహించారు.

ఎన్నికల సామగ్రి సిద్ధం చేయడం, బందోబస్తు, అవసరమైన సిబ్బంది ఎంపిక, శిక్షణ ఇవ్వడం, రవాణా సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. తగు సూచనలు, మార్గదర్శకాలు చేశారు. ఎన్నికలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఎన్నికల బాధ్యతల విషయానికి వస్తే జాయింట్ కలెక్టర్ ఎన్నికల కోడ్ అమలు పరిశీలిస్తారు. ఎస్పీ మల్లికాగర్గిక్ శాంతిభద్రతలు, బందోబస్తు నిర్వహణ, వెలుగొండ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన యంత్రాంగం, సిబ్బంది నియామక బాధ్యతలు అప్పగించారు. ఇలా 22 రకాలుగా పనులను విభజించి వాటి పర్యవేక్షణకు జిల్లా అధికారులను నియమించారు. వారి విధుల్లో ఇప్పటికే నిమగ్నమై ఉన్నారు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. ఇక పోటీ చేసే అభ్యర్థుల్లోనూ జోరు పెరిగింది. తొలిరోజునే తెలుగుదేశం నుంచి గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా కంచర్ల శ్రీకాంత్ నామినేషన్ వేశారు. పిడిఎఫ్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డి నామినేషన్లకు సిద్ధమవుతున్నారు. అందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే ప్రచారంలో ముందున్నారు. అన్ని మండలాల్లో పర్యటించి ప్రచారం నిర్వహిస్తున్నారు. వైసిపి నుంచి గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్యాంప్రసాద్‌రెడ్డి పాలపక్ష ఎమ్మెల్యేలతో భేటీలు నిర్వహిస్తున్నారు. అధికారం ఉన్నందున అన్నీ తమకు అనుకూలంగా మారతాయనే ఆలోచనలో పాలక పక్ష నేతలున్నారు. ప్రస్తుతం ఉద్యోగుల్లో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి ఉంది. దీనిపైనా ఆరా తీస్తున్నారు. ఓటర్లను ఏదో రకంగా ప్రలోభాలకు గురిచేస్తున్నారు. సచివాలయ సిబ్బందిపైనా ఆశలు పెట్టుకున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు మాత్రం ప్రభుత్వ తీరుపై భగ్గుమంటున్నారు. ఇదే పాలకపక్ష నేతల్లో ఆందోళన కలిగిస్తోంది. తెలుగుదేశం విషయానికి వస్తే గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న కంచర్ల శ్రీకాంత్ నామినేషన్ వేశారు. ఆయన పార్టీపరంగానే ప్రచారం, వ్యూహంలో నిమగ్నమై ఉన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత, పార్టీపరంగా ఉండే ఓటర్లపైనే ఆయన ఆశలు పెట్టుకున్నారు. ఏదేమైనా ఈసారి రాజకీయ రంగు పులుముకున్నాయి. గత ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులకు, తెలుగుదేశం అభ్యర్థులకు జరిగిన పోరులో ఇద్దరూ పిడిఎఫ్ కూటమి నుంచే గెలిచారు. ఈసారి పిడిఎఫ్‌కు, వైసిపి, తెలుగుదేశం అభ్యర్థుల మధ్య ముక్కోణపు ▶ 3లో

'అప్పర్ భద్ర' ప్రాజెక్టుతో

'వెలిగొండ'కు అన్యాయమే.!

- నికర జలాలు లేనప్పటికీ నిధులు మంజూరు చేసిన కేంద్రం
- కేంద్ర ప్రభుత్వ తీరుపై రైతుసంఘాల ఆగ్రహం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వెలిగొండ ప్రాజెక్టుతో పాటు కర్నూలు, అనంతపురము, కడప జిల్లాలకు తుంగభద్ర నుంచి అందే నీటి వాటా భద్రంగా ఉంటుందా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. దీనికి ప్రధాన కారణం అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్ర బడ్జెట్లో భారీ ఎత్తున నిధులు కేటాయించడమే.. తుంగభద్ర ఎగువ భాగంలో కర్నాటక చేపట్టిన అప్పర భద్ర ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం 2023-24 బడ్జెట్లో రూ.5300 కోట్లు కేటాయించింది. తుంగభద్ర డ్యామ్‌పై తుంగ, భద్ర నదుల రెండూ కలిసి తుంగభద్రగా హొస్పేట్ వద్ద ఏర్పడుతాయి.

కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మూడు రాష్ట్రాలకు నీటిని అందించే బహుళార్థక ప్రాజెక్టు ఇది. ఈ ప్రాజెక్టు ప్రారంభంలో 130 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించారు. అయితే పూడిక కారణంగా ప్రస్తుతం దీని నీటి నిలువ సామర్థ్యం 100 టిఎంసిలకు పరిమితమైంది. ఈ ప్రాజెక్టు నుంచి హెచ్ఎసి(ఎగువ ప్రధాన కాలువ), ఎల్ఎల్‌సి (దిగువ ప్రధాన కాలువ) ద్వారా కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలకు నీరు అందుతుంది. వాటితో పాటు వెలుగొండ ప్రాజెక్టుకు సైతం నీరు అందే అవకాశం ఉంది. హెచ్ఎలసి కింద అనంతపురం, కడప జిల్లాల్లో 2.84 లక్షల ఎకరాలు, ఎల్ఎల్‌సి కింద కర్నూలు జిల్లాలో 1.57 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఆంధ్రప్రదేశ్ వైపునున్న ఎల్ఎల్‌సికి 24 టిఎంసీలు, హెచ్ఎల్‌సికి 32,50 టిఎంసిలు కేటాయించగా పూడిక కారణంగా తుంగభద్ర డ్యామ్‌లో నీటి నిలువ సామర్థ్యం తగ్గడంతో ఇప్పుడు ఏటా సగటున దామాషా పద్ధతిలో ఎల్ఎల్‌సికి అందుతున్న నీరు 18 నుంచి 20 టిఎంసిలు, హెచ్ఎల్‌సికి అందుతున్న నీరు 23.50 టిఎంసిల వరకే ఉంటోంది. దీంతో తుంగభద్ర డ్యాముకు ఎగువ భాగంలో కర్నాటక రాష్ట్రం తుంగ, భద్ర నదులపై ప్రత్యేకంగా ప్రాజెక్టులు నిర్మిస్తుండటంతో ఆంధ్రప్రదేశ్‌కు కొన్ని అభ్యంతరాలూ ఉన్నాయి. అప్పర్ భద్ర ప్రాజెక్టును 29.75 టిఎంసిల సామర్థ్యంతో కర్నాటక రాష్ట్ర ఈ ప్రాజెక్టును చేపట్టింది. ఇది పూర్తయితే సుమారు 30 టిఎంసిల నీరు ముందు భద్రలో నిలువ అయిన తరువాత తుంగభద్ర డ్యామ్‌లోకి వస్తాయి. వర్షాభావ పరిస్థితులు నెలకొని వర్షాలు ఆలస్యమైన సమయంలో ప్రాజెక్టులోకి నీరు రావడం ఆలస్యమయితే ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి ఆయకట్టుకు సరైన సమయంలో నీరు అందే అవకాశం లేకుండా పోతుంది. దీంతో పాటు తుంగభద్ర నదిపై కర్నూలు జిల్లాలో నిర్మించిన సుంకేసుల బ్యారేజి నుంచి కర్నూలు, కడప (కెసి) కెనాల్ కర్నూలు నగరం మీదుగా కడప వరకూ నీరందిస్తుంది. దీని కింద 1.10 లక్షల ఎకరాల ఆయకట్టు భూమి ఉంది. తుంగభద్ర నుంచి ▶ 2లో

భక్తులకు పటిష్ట భద్రత

- 500 మంది పోలీస్ సిబ్బంది, అధికారులతో పటిష్ట బందోబస్తు
- ఎస్పీ వకుల్‌జిందాల్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-అమర్తలూరు, బాపట్ల జిల్లా

శివరాత్రి పండుగ సందర్భంగా గోవాడ గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వరస్వామి వారి దేవస్థానంలో పూజల కోసం వచ్చే భక్తులకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ గోవాడ గ్రామంలోని శ్రీ బాలకోటేశ్వరస్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఫిబ్రవరి 18న శివరాత్రి పండుగ సందర్భంగా తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లను గురించి స్థానిక అధికారులతో, ఆలయ నిర్వాహకులతో విస్తతంగా చర్చించారు. అనంతరం బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శివరాత్రి పండుగ సందర్భంగా బాపట్ల జిల్లాలో అమర్తలూరు మండలం, గోవాడ గ్రామంలో అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన శ్రీ బాల కోటేశ్వరస్వామి వారి దేవస్థానానికి దాదాపు రెండున్నర లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. రేపల్లె డిఎస్పీ నేతృత్వంలో సుమారు 500 మంది పోలీస్ సిబ్బంది, అధికారులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వాహనాల పార్కింగ్ కి విశాలమైన ప్రత్యేక ప్రదేశాన్ని ఏర్పాటు చేశామని, ఆలయానికి వచ్చే వాహన రాకపోకలకు అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు జరిగే ప్రదేశాలలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన భద్రత ఏర్పాట్లను చేశామన్నారు. భక్తుల సౌకర్యార్థం గుడికి సమీపంలో పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు చేశామని, క్యూ లైన్ లో ఉండే మహిళా భక్తులకు ఇబ్బంది రాకుండా ఉండటం కోసం మహిళా పోలీస్ సిబ్బందిని నియమించామన్నారు. దొంగతనాలు జరగకుండా నివారించేందుకు మఫ్టీలో ఎక్కువ సంఖ్యలో పోలీసులను ▶ 2లో

ఆకలేస్తోంది..

(మొదటిపేజీ తరువాయి)

వేధిస్తోందని, కులాల పేరుతో ఇబ్బందులు పెడుతోందని విద్యార్థులు విలపించారు. తాగడానికి మంచి నీళ్లు కూడా లేవని చెప్పారు. హాస్టల్లోని వసతులను అధికారులు పరిశీలించారు. అక్కడ ఉన్న అధ్వాన పరిస్థితిని చూసి అధికారులు అవాక్కయ్యారు. హాస్టల్ లోపలకి వెళ్లి పరిశీలించగా.. మరుగుదొడ్లు, స్నానపు గదుల పరిస్థితి దారుణంగా ఉంది. పైకప్పు మొత్తం పోవటం వల్ల కోతులు వచ్చి స్నానాలు చేసేటప్పుడు పడే ఇబ్బందులను తహశీల్దారు ఉషాకు విద్యార్థినులు వివరించారు. విద్యార్థులతో అధికారులు మాట్లాడి మండల కాంప్లెక్స్‌లోని బీసీ బాలికల హాస్టల్‌కు తరలించే ప్రయత్నం చేస్తామని, ఉన్నతాధికారులకు నివేదిక పంపించి.. సిబ్బందిపై చర్యలు తీసుకునే విధంగా చూస్తామని వివరించారు. హాస్టల్ వద్దకు ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు, కెవిపిఎస్ సింగరాయకొండ మండల అధ్యక్షుడు పేమల బాబూరావు వచ్చి. పరిశీలించారు. అన్నం కావాలని విద్యార్థినులు రోడ్డెక్కారంటే హాస్టల్ పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుందని పేర్కొన్నారు. తహశీల్దారు ఉషా, ఎంపిడిఒ జమీఉల్లా, డిప్యూటీ తహశీల్దార్ తన్నీరు వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తన్నీరు తిరుమలరావు హాస్టల్లో పరిశీలించి విద్యార్థులకు న్యాయం చేస్తామని భరోసా ఇవ్వడంతో విద్యార్థినులు కళాశాలకు వెళ్లారు. ఈ ఘటనపై ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్ స్పందిస్తూ.. వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని జిల్లా అధికారులకు లేఖ రాశారు. .

అప్పర్ భద్రత ప్రాజెక్టుతో 'వెలిగొండ'కు అన్యాయమే.!

(మొదటిపేజీ తరువాయి)

నీటి విడుదల ఆలస్యం అయితే కెసి కెనాలు కూడా పూర్తి స్థాయిలో నీరందకుండా పోయే ప్రమాదం ఉంది. కరువు జిల్లాలైన కర్నూలు, అనంతపురం జిల్లాలకు నీటిని అందించే తుంగభద్ర నుంచి నీటి విడుదల ఆలస్యం అయ్యేలా అప్పర భద్రకు నిధులు కేటాయించడం సరైందికాదు. కేంద్ర ప్రభుత్వం అప్పర్ భద్రకు కేటాయించిన నిధులను వెనక్కి తీసుకోవాలి.

వెలిగొండకు అన్యాయం..

అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణంతో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. రాయలసీమ ఎడారిగా మారే అవకాశం ఉంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో కర్నాటక రాష్ట్రంలో ఎన్నికల ప్రయోజనాల కొరకు రూ. 5300 కోట్ల అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణానికి, కేంద్ర జల సంఘం నికర జలాలు లేనప్పటికీ కేటాయించడం దారుణం. దీంతో రాయలసీమ ప్రాంతమైన జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న వెలుగొండ ప్రాజెక్టుకు అన్యాయం జరగనుంది. మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, ఉదయగిరి, కడప ప్రాంతంలోని బద్వేల్ తదితర 26 మండలాలు శాశ్విత కరువు మండలాలుగా మారే పరిస్థితి ఉంది. సుప్రీంకోర్టులో కృష్ణా జలాలపైన విచారణ పెండింగ్‌లో ఉండగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు పెండింగ్‌లో ఉండగా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం పట్ల రైతు సంఘం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. మార్కాపురం ప్రాంతంలోని 26 మండలాలు ఏడారి కాకుండా శ్రీశైలం డ్యాం వద్ద 850 అడుగుల నీటి మట్టాన్ని పెంచే విధంగా రాయలసీమ జిల్లాలకు కూడా న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది. వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ. రెండు వేల కోట్లు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి కోరారు.

'పది' విద్యార్థులకు మోడల్ పరీక్ష

ప్రజాశక్తి-భట్టిప్రోలు

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఐలవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మోడల్ పరీక్ష గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు పి.మనోజ్ మాట్లాడుతూ ప్రతిభా వంతులైన ఉపాధ్యాయులుతో రూపొందించబడిన మోడల్ పరీక్ష విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.

భక్తులకు పటిష్ట భద్రత

(మొదటిపేజీ తరువాయి)

నియమిస్తున్నట్లు తెలిపారు. చిన పిల్లలకు, మహిళలకు సహాయం కోసం మహిళా పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున కార్యక్రమం పూర్తి అయి అందరూ ఇళ్లకు వెళ్లే వరకు పూర్తిగా రక్షణ కల్పిస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసులు నియమ నిబంధనలు పెట్టేది భక్తుల సౌకర్యం కోసమేనని గ్రహించి, పోలీసు వారి సూచనలను పాటిం చాలన్నారు. ం భక్తులు తమ వెంట తెచ్చుకున్న నగదును, బంగారాన్ని, మొబైల్ ఫోన్లను, వారి సామాన్లను జాగ్రత్తగా చూసుకుంటూ ఉండాలన్నారు. కార్యక్రమంలో రేపల్లె డిఎస్‌పి టి. మురళీకష్ణ, జిల్లా ఎస్.బి ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్, చుండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.కళ్యాణ్ రాజు, వేమూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, అమర్తలురు ఎస్ఐ అనిల్ కుమార్, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దావా సమను

అండర్ ఆర్డర్ 5 రూల్స్ 1&5 ఆఫ్ సి.పి.సి.
మహారాజశ్రీ కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం: 83/2021

కెనరా బ్యాంకు కనిగిరి శాఖ ...వాది

వర్సెస్

జి.వి.ఎం. ఆగ్రో ఫామ్ & ట్రేడర్స్ రిప్రజెంటెడ్ బై ప్రొప్రైటర్ గురిరెడ్డి విజయమ్మ ...ప్రతివాది

టు,
గురిరెడ్డి విజయమ్మ, ఆర్/ఓ డోర్ నెంబర్: 8-339, ఆంధ్ర బ్యాంక్ వీధి, కనిగిరి ప్రకాశం జిల్లా, అనువారికి.

పై నంబరు దావా పరిహారములు పొందగోరి వాది నీ పైన దావా దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేదీ: 21-02-2023 ఉదయం గం:10-30 లకు పైకోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరై తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షముందు వ్యాజ్యమును విమర్శ చేసి తీర్మానించబడును తెలుసుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 21.2.2023
కనిగిరి
తేది: 16-02-2023

జె. రాజేంద్ర బాబు,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా,
సెల్ : 9848915273.

దావా సమను

అండర్ ఆర్డర్ 5 రూల్స్ 1&5 ఆఫ్ సి.పి.సి.
మహారాజశ్రీ కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం: 88/2021

కెనరా బ్యాంకు కనిగిరి శాఖ ...వాది

వర్సెస్

కిసాన్ బయోటెక్ రిప్రజంటెడ్ బై బ్రాంచి మేనేజర్
1. కూనం ఈశ్వరమ్మ, 2. గురిరెడ్డి విజయమ్మ ...ప్రతివాదులు

టు, కూనం ఈశ్వరమ్మ, భర్త వెంకట సుబ్బారెడ్డి, ఆర్/ఓ డోర్ నెంబర్: 8-272, కరణం వీధి, కొత్తపేట, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా.
2. గురిరెడ్డి విజయమ్మ, ఆర్/ఓ డోర్ నెంబర్: 8-339, ఆంధ్రా బ్యాంక్ వీధి, కనిగిరి, ప్రకాశం జిల్లా అను వార్లకు.

పై నంబరు దావా పరిహారములు పొంద గోరి వాది నీ పైన దావా దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేదీ: 21-02-2023 ఉదయం గం:10-30 లకు పైకోర్టు వారి యెదుట మీరు స్వయంగా గాని లేదా ప్లీడర్ గారి ద్వారా గాని హాజరె తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షముందు వ్యాజ్యమును విమర్శ చేసి తీర్మానించబడును తెలుసుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 21.2.2023
కనిగిరి
తేది: 16-02-2023

జె. రాజేంద్ర బాబు,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా,
సెల్ : 9848915273.

దావా సమను

అండర్ ఆర్డర్ 5 రూల్స్ 1&5 ఆఫ్ సి.పి.సి.
మహారాజశ్రీ కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం: 68/2021

కెనరా బ్యాంకు కనిగిరి శాఖ ...వాది

వర్సెస్

సి.వి.ఆర్. ట్రేడర్స్ & సప్లయర్స్ రిప్రజెంటెడ్ బై ప్రొప్రైటర్ చిర్లా నాగేంద్రకుమార్ రెడ్డి ...ప్రతివాది

టు,
చిర్ల నాగేంద్రకుమార్ రెడ్డి, ఆర్/ఓ డోర్ నెంబర్: 9-317, గార్లపేట వీధి, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా, అను వారికి.

పై నంబరు దావా పరిహారములు పొంద గోరి వాది నీ పైన దావా దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేదీ: 21-02-2023 ఉదయం గం:10-30 లకు పైకోర్టు వారి యెదుట మీరు స్వయంగా గాని లేదా ప్లీడర్ గారి ద్వారా గాని హాజరె తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షముందు వ్యాజ్యమును విమర్శ చేసి తీర్మానించబడును తెలుసుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 21.2.2023
కనిగిరి
తేది: 16-02-2023

జె. రాజేంద్ర బాబు,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా,
సెల్ : 9848915273.

దావా సమను

అండర్ ఆర్డర్ 5 రూల్స్ 1&5 ఆఫ్ సి.పి.సి.
మహారాజశ్రీ కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం: 64/2021

కెనరా బ్యాంకు కనిగిరి శాఖ ...వాది

వర్సెస్

ఇ.ఎస్.ఆర్.ఎం గ్లొబల్ అండ్ అగ్రి ట్రేడర్స్ రిప్రజెంటెడ్ బై ప్రొప్రైటర్ కూనం ఈశ్వరమ్మ ...ప్రతివాది

టు,
కూనం ఈశ్వరమ్మ, భర్త వెంకట సుబ్బారెడ్డి, ఆర్/ఓ. డోర్ నెంబర్: 8-255, కరణం వీధి, కొత్తపేట, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా, అను వారికి.

పై నంబరు దావా పరిహారములు పొంద గోరి వాది నీ పైన దావా దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేదీ: 21-02-2023 ఉదయం గం:10-30 లకు పైకోర్టు వారి యెదుట మీరు స్వయంగా గాని లేదా ప్లీడర్ గారి ద్వారా గాని హాజరె తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షముందు వ్యాజ్యమును విమర్శ చేసి తీర్మానించబడును తెలుసుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 21.2.2023
కనిగిరి
తేది: 16-02-2023

జె. రాజేంద్ర బాబు,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9848915273.

ప్రకటన

ప్రకాశం జిల్లా, మార్కాపురం మండలం, మార్కాపురం టౌన్ కాపురస్తుడైన గువ్వల రమణారెడ్డి తండ్రి కోటిరెడ్డి మరియు ఎస్ఎస్ఎస్ చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మార్కాపురం వారు కలిసి ఇచ్చిన ప్రకటన.

క్రింద కనపరిచిన ఖాళీ స్థలం రిజిష్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్ 7262/2022, తేదీ: 10-10-2022 సర్వే నెంబర్ 882/1, 882/బి2 అండ్ 926/1, 175.30 చదరపు గజాలు గల స్థలం కోర్టు వివాదంలో ఉన్నది. మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో మమేకల హనుమాంజలి దేవి, భర్త: వెలుగొండారెడ్డి (లేట్), ఉమ్మారెడ్డిపల్లి గ్రామం, నాగేళ్లముడుపు పోస్టు, తర్లుపాడు మండలం, ప్రకాశం జిల్లా, మీద సివిల్ కేసు పెండింగ్‌లో ఉన్నది. కాబట్టి క్రింద కనపరిచిన షెడ్యూల్ గల ఖాళీ స్థలం అమ్మడం కానీ, కొనడం కానీ, ఎలాంటి లావాదేవీలు జరపరాదు. అలా జరిపిన పక్షంలో వారిని కూడా కేసులో పార్టీగా చూపబడును.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, మార్కాపురం జిల్లా రిజిస్ట్రేషన్, మార్కాపురం సబ్ డిస్ట్రిక్, మార్కాపురం మున్సిపాలిటీ లిమిట్స్ సర్వే నెంబరు: 882/1, 882/బి2 అండ్ 926/1, ఫ్లాట్ నెంబర్ 55, 56, స్థల విస్తీర్ణం 175.30 చదరపు గజాలు గల స్థలం హద్దులు.
తూర్పు: 25 అడుగుల వెడల్పు గల రోడ్డు
దక్షిణం: ఫ్లాట్ నెంబర్ 56 సగం స్థలం
పడమర: ఫ్లాట్ నెంబర్స్ 30, 31 ఖాళీ స్థలం
ఉత్తరం: ఫ్లాట్ నెంబర్ 56 ఖాళీ స్థలం.

ఇట్లు
కె.అచ్చిరెడి
న్యాయవాది, మార్కాపురం

దావా సమను

అండర్ ఆర్డర్ 5 రూల్స్ 1&5 ఆఫ్ సి.పి.సి.
మహారాజశ్రీ కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం: 65/2021

కెనరా బ్యాంకు కనిగిరి శాఖ ...వాది

వర్సెస్

మినరల్స్ & కోల్ ఫెడరేషన్ రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్స్ 1. జి. అశ్విన్ కుమార్, 2 చిర్ల నాగేంద్ర వీర్ రెడ్డి ...ప్రతివాదులు

టు,
1.జి అశ్విన్ కుమార్, ఆర్/ఓ డోర్ నెంబర్: 2-22, పందలపాడు గ్రామం, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా,
2. చిర్ల నాగేంద్ర వీర్ రెడ్డి, ఆర్/ఓ. డోర్ నెం: 9-314, గార్లపేట వీధి, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా అను వార్లకు.

పై నంబరు దావా పరిహారములు పొంద గోరి వాది నీ పైన దావా దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేదీ:21-02-2023 ఉదయం గం:10-30 లకు పైకోర్టు వారి యెదుట మీరు స్వయంగా గాని లేదా ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షముందు వ్యాజ్యమును విమర్శ చేసి తీర్మానించబడును తెలుసుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ 21.2.2023
కనిగిరి
తేది: 16-02-2023

జె. రాజేంద్ర బాబు,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా,
సెల్ : 9848915273.

దావా సమను

అండర్ ఆర్డర్ 5 రూల్స్ 1&5 ఆఫ్ సి.పి.సి.
మహారాజశ్రీ కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం: 67/2021

కెనరా బ్యాంకు కనిగిరి శాఖ ...వాది

వర్సెస్

యూనివర్సల్ బయోఫ్యూల్ రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్స్ 1. జి. అశ్విన్ కుమార్, 2. చిర్ల నాగేంద్ర వీర్ రెడ్డి ...ప్రతివాదులు

టు,
1. జి. అశ్విన్ కుమార్, ఆర్/ఓ డోర్ నెంబర్: 2-22, పందలపాడు గ్రామం, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా,
2. చిర్ల నాగేంద్ర వీర్ రెడ్డి, ఆర్/ఓ డోర్ నెం: 9-317, గార్లపేట వీధి, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా అను వార్లకు.

పై నంబరు దావా పరిహారములు పొంద గోరి వాది నీ పైన దావా దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేదీ: 21-02-2023 ఉదయం గం:10-30 లకు పైకోర్టు వారి యెదుట మీరు స్వయంగా గాని లేదా ప్లీడర్ గారి ద్వారా గాని హాజరె తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షముందు వ్యాజ్యమును విమర్శ చేసి తీర్మానించబడును తెలుసుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 21.2.2023
కనిగిరి
తేది: 16-02-2023

జె. రాజేంద్ర బాబు,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా,
సెల్ : 9848915273.

CHANGE OF NAME

I, THOTAKURA NACHRAIAH (wrongly recorded in Pension Payment Order No. S/076319/98), R/o. D.No.10-100, Kothapeta Village, Vetapalem Mandal, Bapatla District, A.P., hereby state that my Actual & Correct Name is **THOTAKURA NANCHARAIAH.**

Notice under Order 21 Rule 54 (IA) of C.P.C
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : KANDUKUR
E.P.No. 1/2018
O.S.No. 21 / 2006

Kesineni Venkateswarlu - DHR/Plaintiff
Vs
Varikuti Audireddy - JDR / Defendant

To,
Varikuti Audireddy, S/o **Singareddy**
Business cum Agriculturist,
R/o Malepadu Village and Post,
Ponnaluru MandaI, Prakasam District.

Sir,

Whereas you have failed to satisfy a Decree passed against you on the day of 23.11.2006 in above referred suit OS NO.21/2006 in favour of Decree holder Kesineni Venkateswarlu for Rs.3,12,000/-. It is ordered that you Varikuti Audireddy (JDR) are hereby prohibited and restrain until the further order from transferring or charging of the property specified in the scheduled here under annexed by sale gift or otherwise and that a person and that they are hereby prohibited from receiving the same day purchase, gift or otherwise, it is also ordered that you should attend to the court on 24th day of February. 2023. To take notice of the date fix for setting the terms of the proclamation of the sale.

Schedule

Prakasam District, previously Markapuram District presently Nellore District, Registration, Kandukur Sub Registration, Ponnaluru MandaI, Malepadu village and Panchayati below mentioned properties. **Item No.1:** Ditto village, Sy.no. 68 an extent of Ac. 2.72 cents dry land **bounded by: East :** Lands of Kurra Venkateswarlu and others **South :** Land of Gochipathala Swamydasu **West :** Lands of Sirigiri Brahmaiah and others **North:** Sy.No. 65 land **Item No.2:** Ditto village, Sy.no. 67/1 an extent of AC.2.43 cents dry land **bounded by: East :** Lands of Sirigiri China Kondaiah **South :** Land of Sirigiri Peda Kondaiah, **West :** Lands of Sirigiri Malakondaiah **North :** Land of Brahmaiah **Item No.3:** Ditto village, Sy.no. 74/3B an extent of Ac.0.50 cents dry land **bounded by: East :** Lands of Tavva Kondaiah, **South :** Gayallu, **West :** Poramboku land **North:** Lands of Challa Malakondaiah and others **Item No.4:** Ditto village, Sy.no. 165/1B an extent of Ac.O.61 cents dry land bounded by: **East :** Lands of Sirigiri Peda Kondaiah and China Kondaiah, **South :** Poleramma Temple Manyam, **West :** Lands of Sirigiri Raghavaiah and Sirigiri Malakondaiah, **North:** Well and land of Sirigiri Peda Kondaiah **Items 1 to 4 total Extent is Ac.5.60 cents.**

K.V. Lakshmi Narayana
Advocate for the DHR
Kandukur.

ప్రజాశక్తి
శుక్రవారం 17 ఫిబ్రవరి 2023

బాధితులకు ఎమ్మెల్యే గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి పట్టణంలోని 4వ వార్డుకు చెందిన ఇటికెల మరియమ్మ కేన్సర్ వ్యాధితో బాధపడుతుంది. ఈ విషయం గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బాధితురాలి నివాస గృహానికి వెళ్లి పరా మర్శించారు. అదే వార్డులకు చెందిన షేక్ షమీల పక్షవాతంతో బాధ పడుతుండటంతో ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు . కందుకూరి కపారావు కాలి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా ఎమ్మెల్యే పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు, జవ్వాజి హనుమంతరావు కుమారుడు అంకారవు ఇటీవల మతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. 15వ వార్డుకు చెందిన దుడ్డు రాఘవమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే వార్డుకు చెందిన బాణాల రవికుమార్ చేతికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు సంజీవనగర్‌కు బత్తుల వీరరాఘవులు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రాఘవులు మతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. మండల పరిధిలోని గోపాలపురం మాజీ సర్పంచి యర్రా రాఘవయ్య కుమారుడు మహేష్ అనారోగ్యంతో బాధ పడుతుండగా ఎమ్మెల్యే పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన చెన్నుపాటి వెంకటేశ్వర్లు ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన్ని ఎమ్మెల్యే పరామర్శించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

బాధిత కుటుంబానికి పరామర్శ

సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామానికి చెందిన దుద్యాల సంజీవయ్య (25) అనే యువకుడు లివర్ చెడిపోవడంతో మృతిచెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల్లో ఒకటైన మద్యపాన నిషేధమనే నవరత్నం నేలరాలినట్లు తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కినట్లు తెలిపారు.మహిళల మాంగల్యాలు తెంచుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు సాగిస్తున్నట్లు తెలిపారు. మద్యపాన నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి మద్యం అమ్మకాలతో ప్రభుత్వాన్ని నడిపే దుస్థితిలో ఉన్నట్లు తెలిపారు. గతంలో మద్యం తయారీ నుంచి దుకాణాలకు రవాణా అయ్యేవరకు ప్రభుత్వ నిఘా ఉండేదని తెలిపారు. మద్యం వాహనాలపై ట్రాక్ , వ ట్రేస్ సిస్టమ్ నిఘా ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి చెప్పి, మద్యం రవాణా సాగిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం నగరాలు గంజాయి, మాదక ద్రవ్యాల కేంద్రాలుగా మారాయని తెలిపారు. ఈ తంతు ముఖ్యమంత్రి, వైసిపి నేతల కనుసన్నల్లో నడుస్తుందని తెలిపారు. వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు మహిళలందరూ సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గొట్టిపాటి తెలిపారు.

పాఠశాలకు సౌండ్ బాక్స్‌లు బహూకరణ

ప్రజాశక్తి- మేదరమెట్ల

మండల పరిధిలోని కొరిశపాడు జగజ్జీవన్ నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు స్థానికుడు డాక్టర్ దండు జయప్రకాష్ నారాయణ రెడ్డి రూ.13 వేల విలువైన సౌండ్ బాక్స్‌లను గురువారం బహూ కరించారు. విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ల అందజేశారు. అనంతరం జయప్రకాష్ నారాయణ దంపతులను స్కూల్ యాజవ రాన్యం సత్కరించింది. ఈ కార్యక్రమంలో స్కూల ప్రధానోపా ధ్యాయుడు బి. మురళీకష్ణ, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచి ఈపూరి విజయకుమార్, విద్యా కమిటీ చైర్మన్ రామకూరి అనూష, గ్రామస్తులు పాల్గొన్నారు.

దాతలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

దేశానికి శాస్త్రవేత్తలను అందించాలి : డిఇఒ

ప్రజాశక్తి-మేదరమెట్ల

మేదరమెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని అటల్ క్యాటరింగ్ ల్యాబ్‌లో బాపట్ల జిల్లా ఎటిఎల్ ప్రోగ్రాం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి పివిజె. రామారావు మాట్లాడుతూ జిల్లాలో 9 ఎటిఎల్ పాఠశాలలు బాగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆ పాఠశాలలోని విద్యార్థుల్లోఒక్కరినైనా శాస్త్రవేత్తగా దేశానికి అందించాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్కూల్ ప్రగతి గురించి తెలుసుకొని సంతప్తిని వ్యక్తం చేశారు. డిప్యూటీ డిఇఒ ఎ. కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో సజనాత్మక శక్తిని వెలుగు తీసి దేశానికి ఉపయోగపడే శాస్త్రవేత్తలను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఒ సాధిక్, పాఠశాల ఎటిఎల్ ఇన్‌ఛార్జి కె. పోతురాజు జిల్లాలోని వివిధ పాఠశాలల ఎటిఎల్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఇఒ

నామినేషన్ వేసేందుకు వెళ్తున్న టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్

ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ

(మొదటిపేజీ తరువాయి)

పోటీ ఉంటుందా? అనే విశ్లేషణలు కూడా సాగుతున్నాయి. పిడిఎఫ్ కూటమికి ఓటర్లలో ఆదరణ కనిపిస్తోంది. ఈ కూటమి నుంచి ప్రచారంలో ఉన్న ఇద్దరూ మండల స్థాయికి, పాఠశాలలు, పలు సంస్థలకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. పార్టీల నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు నియోజకవర్గ స్థాయిల్లో కార్యకర్తలు, నేతలతో సమావేశాలు పెడుతున్నారు. అందుకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు నేతృత్వం వహిస్తున్నారు. పిడిఎఫ్ అభ్యర్థులు ఆయా వర్గాల ఎజెండాతో క్షేత్రస్థాయికి వెళ్లి సాదాసీదాగా ఎటువంటి ఆర్భాటాలు లేకుండా ప్రచారం చేస్తున్నారు. విద్యావంతులుగా ఉన్న ఈ ఓటర్ల తీర్పే ఇప్పుడు భవిష్యత్ రాజకీయాలకు దిక్సూచి కానుంది.

కోర్టులను పక్కదారి పట్టించేవారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- కంభం రూరల్

తప్పుడు నివేదికలతో కోర్టులను పక్కదారి పట్టిస్తున్న వ్యక్తులపై, తప్పుడు వ్యక్తులకు వత్తాసు పలుకుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజా సంఘాల నాయకులు తహశీల్దారుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి పదడుగుల దూరంలో ఉన్న వివిధ ప్రజా సంఘాల జెండాలు తొలగించాలని కాటమల చెన్నకేశవరావు అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని తాము అధికారులను కోరినట్లు తెలిపారు. అయితే అధికారులు విచారణ చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. దీంతో అధికారుల వైఖరిని తప్పుబట్టాల్సి వస్తుందని తెలిపారు. కందులాపురం కార్యదర్శి బాధ్యతా రాహిత్యమే అందుకు ప్రధాన కారణమని తెలిపారు. అతని చర్యలు తీసుకోవాలని కోరారు. తహశీల్దారుకు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పానుగంటి షాలేం రాజు, నేదరపల్లి జయరాజ్, కాకర్ల మనోజ్, సిపిఐ నాయకులు ఇబ్రహీం, బహుజన పరిరక్షణ సమితి నాయకులు దున్న యోబు, ప్రభాకర్, ఏసు, రమేష్ పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

విద్యార్థులకు సాంకేతిక విద్య అవసరం : ఎంఇఒ

ప్రజాశక్తి-మద్దిపాడు

విద్యార్థులకు సాంకేతిక విద్య ఎంతో అవసరమని ఎంఇఒ ఆంజనేయులు తెలిపారు. స్థానిక శ్రీ నాగార్జున పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తయారు చేసిన వస్తువులను పాఠశాల ఆవరణలో గురువారం ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను ఎంఇఒ ప్రారంభించారు విద్యార్థులు తయారు చేసిన ఈపిల్ టవర్, ఫైర్ అలారం చూపరులను ఆకర్షించాయి. అనంతరం ఎంఇఒను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధినేత ఎవిఎస్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయులు అరికట్ల మాధవి, లక్ష్మి నారాయణ, శ్రీను, యోగేశ్వరరావు, వినయ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు తయారు చేసిన ఈపిల్ టవర్

ఫైనాన్స్ వ్యాపారుల వేధింపులతో మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-ముండ్లమూరు

ఫైనాన్స్ వ్యాపారుల వేధింపు తాళలేక ఓ మహిళ పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మండల పరిధిలోని మక్కెనేనివారిపాలెంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి శివకుమారి(19) ఆటో ఫైనాన్స్ వ్యాపారుల వేధింపులు తాళ లేక మనస్తాపంతో పురుగు మందు తాగింది. కుటుంబ సభ్యులు ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చిక్సిత పొందుతూ శివకుమారి మృతిచెందింది. మృతురాలి తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తహశీల్దారు ఉషారాణి సమక్షంలో శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని మృతురాలి బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి శ్రీనివాసరావు

ఆటో దొంగ అరెస్టు

5 ఆటోలు, బైకు స్వాధీనం

బాపట్ల : చెడు వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలని ఆశతో ఆటోలు దొంగలిస్తున్న దొంగను బాపట్ల పట్టణ పోలీసులు అరెస్ట్ చేసినట్లు డిఎస్‌పి ఎ. శ్రీనివాసరావు తెలిపారు. బాపట్ల పట్టణ పోలీసు స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి వివరాలు వెల్లడించారు. డిఎస్‌పి కథనం ప్రకారం... పల్నాడు జిల్లా ,మాచవరం మండలం ,పిన్నెల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్ చిన్న గత కొంతకాలంగా బాపట్ల జిల్లా స్టూవర్టుపురం పెద్ద గ్యాంగులో నివాసం ఉంటున్నాడు. బాపట్ల పరిసర ప్రాంతాల్లో ఆటోలు దొంగలిస్తూ వాటిని విడిభాగాలు చేసి అమ్ముకుంటున్నాడు. ఈ క్రమంలో ఎస్‌పి వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పట్టణ, జిల్లా పోలీసులు రంగంలోకి దిగి ఆటోలను దొంగిలిస్తున్న శ్రీరామ్‌ను అరెస్టు చేశారు. నిందితుడి వద్ద ఓ బైకు, ఐదు ఆటోలు, రూ 5వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆటో దొంగను పట్టుకున్న పట్టణ సిఐ కష్ణయ్య, పోలీసు సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో బాపట్ల పట్టణ సిఐ పి. కష్ణయ్య, ఎస్ఐ సింగయ్య పాల్గొన్నారు.

బైకును ఢీకొన్న కళాశాల బస్సు

వ్యక్తి మృతి

చీరాల : సైకిల్‌ను ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాల బస్సు ఢీకొన్న ఘనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన వేటపాలెం మండలం కొత్తపేట వీవర్స్ కాలనీ వద్ద గురు వారం చోటు చేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం...చీరాల మండలం ఈపూరుపాలెం సిండికేట్ వీవర్స్ కాలనీకి చెందిన లక్ష్మీనారాయణ (45) వత్తి రీత్యా చేనేత కార్మికుడు. ప్రస్తుతం చేనేత పనులు లేకపోవటంతో పెయింట్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. రోజులాగే సైకిల్‌పై పనికి వెళు తున్నాడు. ఈ క్రమంలో కొత్తపేట బిఎస్ఎన్ఎల్ కార్యాలయ సమీపంలో సెయింటెన్స్ ఇంజినీరింగ్ కళాశాల బస్సు ఢీకొంది. దీంతో లక్ష్మి నారాయణ అక్కడిక్కడే మతిచెందాడు.టూటౌన్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమ్తిం ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

మృతిచెందిన లక్ష్మీనారాయణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్రికెట్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-బాపట్ల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల 2022-23 క్రికెట్ జట్టును బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఎంపిక చేసినట్లు ఎంపిక కమిటీ సభ్యులు శ్రీనివాస్ బుధవారం తెలిపారు. గుంటూరు ఆర్‌విఆర్ మరియు జెసి కళాశాల కళాశాలకు చెందిన క్రికెట్ క్రీడాకారులు ఎం.సత్యనారాయణ , ఎ.శ్యాంప్రకాష్, ఎస్.శివాజీ, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన పి.విజయ్, ఎ,శివసంతోష్, నరసరావుపేట ఎస్‌కెఆర్‌బిఆర్ కళాశాలకు చెందిన తోఫిద, మహేష్ రెడ్డి, డి,హేమంత్, గుంటూరు హిందూ కళాశాలకు చెందిన సిద్ధార్థ, వసంత వర్ధన్, గుంటూరు జెకెసి కళాశాలకు చెందిన పురుషోత్తమరెడ్డి, గుంటూరు ఎసి కళాశాలకు చెందిన కార్తికేయహరికుమార్, సత్తెనపల్లి ప్రగతి డిగ్రీ కళాశాలకు చెందిన ఎస్‌కె. బాజీ, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి చెందిన రాజేష్, పి.సూర్యవంశి, ఎ.జయసూర్యనాధ్, స్టాండ్ బైగా జి.డ్యాని, కె.అనిల్, కె.శంకర్, శాయితరుణ్‌చ జట్టుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపిక కమిటీలో బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వై.అంకమ్మ చౌదరి,పెదనందిపాడు ఆర్ట్స్ కళాశాల పీడీ పి.శ్రీనివాస్, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌కె. నజీర్, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు డి. రామమోహనరావు పాల్గొన్నారు.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికైన కీడ్రాకారులతో ఎంపిక కమిటీ సభ్యులు

రికార్డులు పరిశీలిస్తున్న ఆర్‌డిఓ

సచివాలయంలో పరిశీలన

ప్రజాశక్తి -భట్టిప్రోలు

మండల పరిధిలోని వెల్లటూరు గ్రామ సచివాలయాన్ని రేపల్లె ఆర్‌డిఓ పార్థసారథి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలు ,ప్రజల అవసరాలు,జగనన్న కాలనీ గహ నిర్మాణాలు, మౌలిక వసతులు వాకబు చేశారు.అనంతరం రికార్డులు తనిఖీ చేసి సిబ్బందికి సలహాలు, సూచనలు అందజేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేవిధంగా చూడాలని కార్యదర్శి రాంకుమార్ ను ఆదేశించారు. అనంతరం ఎస్‌టి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారుల హాజరు, పౌష్టికాహారం పంపిణీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎంఎల్ శ్రావణ్ కుమార్, ఇన్‌ఛార్జి ఆర్ఐ శివరామకష్ణ, సర్పంచి చౌటురి లక్ష్మీ ,విఆర్‌ఓ వినీత తదితరులు పాల్గొన్నారు. **పంగులూరు :** వాలంటీర్లు తమ పనితీరును మెరుగు పరుచకోవాలని ఎంపిడిఓ ఎంవి. రమణమూర్తి తెలిపారు. మండల పరిధిలోని కోటపాడు గ్రామ సచివాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, సిబ్బంది హాజరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వాలంటీర్ల హాజరు సరిగా లేదని, పనితీరు మెరుగుపరచుకొని ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఎప్పటికప్పుడు సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం మండల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్నం భోజన పథకం రికార్డులు, శానిటరీ పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి ప్రసూతి మహిళలు, బాలింతలతో మాట్లాడారు. రికార్డులు, మెనూ పరిశీలించారు. చెత్త నుంచి సంపద కేంద్రాన్ని తనిఖీ చేసి తడి చెత్త, పొడి చెత్త, సేంద్రీయ ఎరువుల తయారీని పరిశీలించారు. అనంతరం సొంత స్థలాల్లో గహ నిర్మిస్తున్న లబ్ధిదారులతో మాట్లాడారు. తర్వాత గ్రామంలోని ఆడిటోరియంలో ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న మందులు పంపిణీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వాసుదేవరావు

ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పర్చూరు నియోజకవర్గ ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు వాసుదేవరావు తహశీల్ధారు కార్యాలయంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఫాం-68, ఓటు కార్డుతో ఆధార్ అనుసంధానం మరియు ఫొటో సిమిలర్ ఎంట్రీ గురించి చర్చించారు. అధికారులు, సిబ్బంది ఎలాంటి ఇబ్బంది లేకుండా సందేహాలను నివృతి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఇంకొల్లు డిప్యూటీ తహశీల్దారు జి.గీతారాణి, రెవెన్యూ డిప్యూటీ తహశీల్దారు బి.లక్ష్మికుమారి, ఎఎస్ఎ పుష్పలత, ఎలక్షన్ ఆపరేటర్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి- అద్దంకి

మున్సిపల్ కార్మిలకు సమస్య పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకుడు జి. వెంకట్రావు మాట్లాడుతూ ఎఫ్‌ఆర్ ఎఎస్, పేస్ యాప్ హాజరు నుంచి మున్సిపల్ కార్మికులను మినహాయించాలన్నారు. మృతి చెందిన కార్మికుల వారసులకు పనిచేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ కార్మికులుగా గుర్తించాలన్నారు. ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పని భారం తగ్గించాలన్నారు. జనాభాకు అనుగుణంగా కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కార్మికులపై వేధింపులు అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి. ఆదాం. జి. భీష్మ, డి.వీరయ్య, యేసు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్లపాలెం

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలకు సంబంధించిన బుక్‌లెట్స్‌ను ప్రజలకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా అర్హులైన ప్రతి పేదవాడు లబ్ధి పొందాలన్నారు. రానున్న రోజుల్లో బాపట్లను మరింత అభివద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పందర బోయిన సుబ్బారావు, వైసిపి మండల కన్వీనర్ సీతారామరెడ్డి, సర్పంచులు దేవరకొండ అంకమ్మ, శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసిలు నాగలక్ష్మి, తాండ్ర సాంబశివరావు, షేక్ ఆసిఫ్ ఆలీ, నాయకులు పేరాల వెంకట సురేష్, మందపాటి పరమానంద కుమార్, పులుగు లక్ష్మారెడ్డి, సామ్యూల్ జాన్, శివారెడ్డి, నాగరాజు రెడ్డి, ఏడుకొండలు, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.



గడప గడపకూ మన ప్రభుత్వం ఎమ్మెల్యే కోన రఘుపతి

మాట్లాడుతున్న అయ్యపరెడ్డి

ఆర్‌టిసి ఆస్తులు లీజుకు ఇవ్వొద్దు

ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వరంలో ధర్నా

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి డిపోలోని 3 ఎకరాల స్థలాన్ని ప్రైవేటు పబ్లిక్ భాగస్వామ్యం (పిపిపి) పేరుతో 33 సంవత్సరాలు లీజు కు ఇవ్వటానికి వ్యతిరేకిస్తూ ఎస డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం. అయ్యప రెడ్డి మాట్లాడుతూ ఆర్‌టిసి ఆస్తులను ఆర్‌టిసి ఆధ్వర్యంలోనే ఉంచి అభివృద్ధి చేయాలన్నారు. ప్రయివేటు వ్యక్తులకు రుణాలు ఇచ్చే బ్యాంకు పేరు ప్రఖ్యాతులు, వేల కోట్ల ఆస్తులు ఉన్న ఆర్‌టిసి ఎందుకు రుణాలు ఇవ్వరని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలోని అనేక డిపోల స్థలాలను పిపిపి విధానంలో ప్రయివేటు వ్యక్తులకు ధారదత్తం చేయడమంటే ఆర్‌టిసి పూర్తిగా నిర్వీర్యం చేయటమేనని ఆయన తెలిపారు. ప్రయివేటు వ్యక్తులకు ఆర్‌టిసి స్థలాలను లీజుకు ఇస్తే కనీసం బస్సులు నిలుపుదల చేసేందుకు కూడా ప్లాంట్ ఫారాలు ఉంచరని తెలిపారు. 33 సంవత్సరాల పాటు ప్రయివేటు వ్యక్తులకు లీజుకు ఇస్తే ఆ తర్వాత ఆర్‌టిసి ఆ ఆస్తులపై సర్వ హక్కులు కోల్పోతుందని ఆయన హెచ్చరించారు. అనంతరం ప్రకాశం మరియు బాపట్ల జిల్లాల కార్యదర్శులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి .గంగాధర రావు, ఫణీంద్ర, కామేశ్వరరావు, శేఖర్, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

ఆయనకు మంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదు

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

దళిత నియోజకవర్గంలో దళితుల పైనే దాడులు జరిగితే పట్టించుకోని మంత్రికి పదవిలో కొనసాగే అర్హత లేదని దళిత హక్కుల పరి రక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి యాన్నం సురేష్ తెలిపారు. వేమూరు నియోజక వర్గం కొల్లూరు మండలం చింతల్లంక ,పెదలంక గ్రామాలలో భూపోరాటం చేస్తున్న దళితులపై అగ్రవర్ణాలు చేసిన దాడులు, నాయకులపై బనాయించి అక్రమ కేసులను నిరసిస్తూ చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణపై కొల్లూరులోని బాబు జగ్జీవన్‌రామ్ కమ్యూనిటీహాల్‌లో దళిత సంఘాలు,ప్రజా సంఘాలు,ముస్లిం మైనారిటీ సంఘం,బిసి సంక్షేమ సంఘ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులతో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు బోనిగల అగస్టీన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ దళితుల హక్కులను కాపాడాల్సిన దళిత మంత్రి నాగార్జున తన స్వార్ధ ప్రయోజనాల కోసం అగ్రవర్ణాల పంచన చేరి దళితుల పై దాడులు చేయించడం దళిత జాతికే అవమాన కరమన్నారు. . మాదిగ దండోరా రాష్ట్ర నాయకుడు యల్లమాటి దాసు మాట్లాడుతూ దళిత ద్రోహి గా ఉన్న మంత్రి నాగార్జున ఒక్క క్షణం కూడా పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. దళిత సంఘం రాష్ట్ర నాయకుడు వంపుగాని గురవయ్య మాట్లాడుతూ ప్రభుత్వ భూములు దళితులకే చెందాలని చట్టం ఉండటంతోనే చింతలంక,పెదలంక గ్రామాల దళితులు ఆర్‌సి భూములు సాగుకు సిద్ధ పడ్డారని తెలిపారు. దాన్ని చూసి ఓర్చు కోలేని అగ్రవర్ణాల వారు పోలీస్ లు,రెవెన్యూ అధికారుల సాక్షిగా దాడులకు పాల్పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైభీంపార్టీ నాయకుడు దోవ రమేష్ రాంజీ, పెనుమాల సుబ్బారావు, బిఎస్‌పి నాయకులు మూల్పూరు బుల్లయ్య, బిసి సంక్షేమ సంఘం నాయకులు మురాల వాసుదేవ్ గౌడ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు చిలక మోహన్, సిఐటియు నాయకులు సిహెచ్. మణిలాల్, జి.సుధాకర్, కౌలు రైతు సంఘం నాయకులు టి.సురేష్, కెవిపిఎస్ జిల్లా నాయకుడు శరత్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు బి.సుబ్బారావు, చేనేత నాయకులు ఎం. సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు వి.వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నేడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాక

వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో పర్యటన

ప్రజాశక్తి-మార్కాపురం

ఈ నెల 17న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మార్కాపురం రానున్నారు. మార్కాపురం ప్రాంతంలో నిర్మితమయ్యే వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తారు. అక్కడ నుంచి వెలిగొండ ముంపు గ్రామాల్లోని నిర్వాసితులతో ముఖాముఖి ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ వెల్లడించారు. స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. నిర్వాసితుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. వెలిగొండ విషయంలో, నిర్వాసితుల సమస్య పరిష్కారంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఏడాదిలో పూర్తి చేస్తామని చెప్పిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్లు కావస్తున్నా పట్టించుకోలేదన్నారు. ఏడాదిలో ఎన్నికలు వస్తున్నాయన్నారు. వెలిగొండను ఎన్నికల వాగ్దానంగా వాడుకోవడం తప్ప పూర్తి చేసే ఆలోచన పాలకులకు లేదన్నారు. రెండున్నర దశాబ్ద కాలంగా నిర్వాసితులు సాయం కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితుల సాయం కోసం బిక్షమెత్తుకున్నట్లు ఆడుక్కోవాల్సి వచ్చిందన్నారు. అయినా పాలకులకు కనికరం లేదన్నారు. నిర్వాసితుల సంఖ్య కుదించేందుకు గజిట్ నోటిఫికేషన్ అనంతరం సర్వేలతో అర్హులైన వారిని ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. వెలిగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసేందుకు, నిర్వాసితులను ఆదుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఉద్యమించక తప్పదన్నారు. ఈ నెల 17వ తేదీ ఉదయం 11 గంటలకు పెద్దారవీడు మండలంలోని సుంకేసుల గ్రామ నిర్వాసితులతో ముఖాముఖి ఉంటుందన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఐ మార్కాపురం నియోజక వర్గ కార్యదర్శి అందె నాసరయ్య, ఏపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు కె.వీరారెడ్డి, ఎఐటి యుసి జిల్లా కార్యదర్శి ఖాశిం పాల్గొన్నారు.

పెంచిన కూలి రేట్లను అమలు చేయాలి

సివిల్ సప్లైస్ డిఎంకి వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై హమాలీలకు జీవో నెంబర్ 3 ప్రకారం పెంచిన కూలి రేట్లను వెంటనే అమలు చేయాలని, 2022 జనవరి నుంచి ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని సివిల్ సప్లై డిఎం గ్లోరియాకు హమాలీ యూనియన్ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ జిల్లాలో వయోభారంతో పనులు మానుకున్న హమాలీలకు పిఎఫ్ తీసుకోనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్నారని, రావలసిన పెన్షన్ కూడా రాక కుటుంబ జీవనం కష్టతరంగా మారుతుందన్నారు. అకారులు వెంటనే హమాలీల పిఎఫ్‌ని విత్ డ్రా చేసుకునే సౌకర్యం కల్పించాలని, పెన్షన్ వచ్చే అవకాశం కల్పించాలని కోరారు. .గత నాలుగు సంవత్సరాల నుంచి హమాలీలుగా చేరిన వారికి పిఎఫ్ కటింగ్ చేసి వారికి నంబర్లు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు . ఈఎస్ఐ సౌకర్యం అమలు కాక చాలా ఇబ్బంది పడుతున్నారని, ప్రస్తుతం ప్రతి చిన్న అనారోగ్యానికి అధిక ఖర్చవుతుందన్నారు. వారికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గత సంవత్సరం ఇవ్వవలసిన యూనిఫారమ్‌ను వెంటనే స్టిచ్చింగ్ చార్జీతో సహ ఇప్పించాలని కోరారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని అన్ని స్టాక్ పాయింట్ లో వాడుకోవడానికి తాగడానికి మంచి నీటి సౌకర్యం కల్పించాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు , హమాలీల యూనియన్ గౌరవ అధ్యక్షుడు కాలం సుబ్బారావు, సివిల్ సప్లై హమాలీస్ జిల్లా అధ్యక్షుడు బి ఆంజనేయులు, పొదిలి పాయింట్ మేస్త్రి శేషయ్య, ఒంగోలు పాయింట్ మేస్త్రి బత్తుల గోపి, యూనియన్ నాయకులు చంద్ర ఉన్నారు.

డిఎంకు అర్జీ ఇస్తున్న నాయకులు

వైభవంగా దేవాలయ మండప శంకుస్థాపన

పెద్ద సంఖ్యలో హాజరైన గిరిజన ఉద్యోగ నాయకులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సుగాలీల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణంలో భాగంగా యర్రగొండపాలెం మండలంలోని మొట్లబోడు తండా వద్ద గురువారం సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలు, దేవాలయ మండపం భూ పూజ వైభవంగా జరిగింది. మండపం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఒంగోలు జీజీహెచ్ సూపరిటెండెంట్ భగవాన్ నాయక్, మార్కాపురం సీఐ భీమానాయక్, నిర్వాహణ కమిటీ నాయకులు డాక్టర్ బాలాజీ నాయక్, సర్పంచ్‌లు మంత్రూ నాయక్, అరుణాబాయిలు ప్రారంభించారు. ఈ సందర్భగా గిరిజన నాయకులు మాట్లాడుతూ వచ్చే ఏడాది సేవాలాల్ జయంతి ఉత్సవాల నాటికి దేవాలయానికి సంబంధించిన మండపం, గోపురం పూర్తి చేసి, ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ఈ నెల 26వ తేది మార్కాపురంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పూజారీ సూర్యనాయక్, సర్పంచ్‌లు మంత్రూ నాయక్, అరుణాబాయి, పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బాలునాయక్, రైల్వే ఉద్యోగి సుందర్ నాయక్, ఉపాధ్యాయులు బదు నాయక్, మంత్రూ నాయక్, సివిల్ సప్లై అధికారి రామావత్ ఆంజనేయ నాయక్, రిటైర్డు గిరిజన అధికారి బజయ్య నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, సేవ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

భూ పూజలో పాల్గొన్న నాయకులు

ధర్నాను జయప్రదం చేయాలి

ఏపిడబ్ల్యుజెఎఫ్ పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మీడియా స్వేచ్ఛపై మోడీ ప్రభుత్వం చేసిన దాడిని నిరసిస్తూ జిల్లా కేంద్రమైన ఒంగోలు ప్రకాశం భవనం వద్ద ఈనెల 17 శుక్రవారం జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపిడబ్ల్యుజెఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్‌వి బ్రహ్మంలు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జరిగే ధర్నా జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులందరూ ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. తప్పని సరిగా ప్రతి జర్నలిస్టు సమయానికి రావాలని, మీడియా స్వేచ్ఛను, మన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు ఉద్యమ రూపంలో హెచ్చరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు సూచించారు.

రహదారి నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం గ్రామంలోని ఉప్పు కొట్టారు భూములకు శాశ్వత రోడ్డును నిర్మించాలని, ఈ విషయంపై మండల సర్వసభ్య సమావేశంలో చర్చించాలని కోరుతూ ఎంపిపి లంకపోతు అంజిరెడ్డికి రైతులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి రహదారి లేక ఉప్పు రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఉత్పత్తి చేసిన ఉప్పును తీసుకువెళ్లాలంటే రోడ్డు మార్గం లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీంతో స్పందించి ఎంపిపి అంజిరెడ్డి మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి పరిష్కారానికి కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పురిణి సురేష్, నాంచార్లు, శ్రీను, తంబి బాలాజీ, పురిణి సుబ్రమణ్యం, పిచ్చయ్య, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి- చీరాల

చీరాల మండలం జాండ్రపేట శివాలయం సమీపంలో గత నెలలో సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను బాలానంద చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి, టిడిపి నాయకులు సజ్జ వెంకటేశ్వర్లు గురువారం పరామర్శించారు. బాధితులు భ్రమరాంబ, కాంచనమాలకు ఒక్కొక్కరికి రూ.10 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మ లలితా మోహన్, సూర్య బాలానందం, వంక హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్రం

ప్రజాశక్తి- మద్దిపాడు

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ప్రజాధనాన్ని దోచిపెడుతుందని కాంగ్రెస్ పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మల సుబ్బారావు తెలిపారు. మండల పరిధిలోని వెల్లంపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఎస్‌సి సెల్ నాయకుడు కొప్పోలు సుబ్బారావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా తుమ్మల సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అదానీ లాంటి బడా కంపెనీలకు ప్రజల సొమ్మును దోచిపెడుతున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్రకు అనూహ్యమైన స్పందన వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి ప్రకాశం, దాసరి రవి, నట్టే సుబ్బారావు, దుంపా యలమందరెడ్డి, సున్నా ఆంజనేయులు, స్వర్ణ కష్ణయ్య, రాజా, వసంతరాయుడు, పులిపాటి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్రతో

తక్కువ ధరకు ఆక్వా ఉత్పత్తులు

- కలెక్టర్ దినేష్ కుమార్
- రైతు బజార్‌లో మినీ ఫిష్ ఆంధ్ర షాపు ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఫిష్ ఆంధ్ర' పథకం ద్వారా ఆక్వా ఉత్పత్తులను తక్కువ ధరలకు ప్రజలకు అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం చేసిన ఆర్థిక సహాయంతో ఒంగోలు నగరంలోని కొత్తపట్నం బస్టాండు సెంటర్‌లోని రైతు బజారులో ఏర్పాటు చేసిన మినీ ఫిష్ ఆంధ్ర షాపును గురువారం ఆయన ప్రారంభించారు. కొత్తపట్నం మండలం కె. పల్లెపాలెం గ్రామానికి చెందిన గొల్లపోతు నాగలక్ష్మీ ఈ షాపును ఏర్పాటు చేశారు. ఇందుకు అవుతున్న మొత్తం వ్యయం రూ.1.85 లక్షలలో రూ.15 వేలు లబ్ధిదారుని వాటా కాగా, మిగిలిన విలువలో రూ.70 వేలు సబ్సిడీ పోను లక్ష రూపాయలను రుణం రూపంలో ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆక్వా ఉత్పత్తుల విక్రయాలపై నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకంలో ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యానికి మేలు చేసే ఆక్వా ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేయడంతోపాటు వీటి ఏర్పాటు ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపరిచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ అవకాశాన్ని మరింత మంది నిరుద్యోగులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఉపేంద్ర, పలువురు అధికారులు పాల్గొన్నారు.

చేపతో కలెక్టర్ దినేష్‌కుమార్

ఎయిడెడ్ ఉపాధ్యాయుల

అక్రమ డిప్యుటేషన్ రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా శాఖ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎయిడెడ్ ఉపాధ్యాయుల అక్రమ డిప్యుటేషన్ రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ ప్రకాశం జిల్లా శాఖ నాయకులు డిమాండ్ చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 40 ఉన్నత ఎయిడెడ్ పాఠశాలలు, 12 ప్రాథమికోన్నత ఎయిడెడ్ పాఠశాలలు, 88 ప్రాథమిక ఎయిడెడ్ పాఠశాలలు ప్రస్తుతం పని చేస్తున్నాయన్నారు. వీటిలో 640 మంది ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. వీరిలో మిగులుగా ఉన్న ఎయిడెడ్ ఉపాధ్యాయులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లోకి శాశ్వత ప్రాతిపదికన సర్దుబాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం డిసెంబర్ 29 న ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు. 2023 జనవరి 6 వ తేదీన బాపట్ల జిల్లా విద్యా శాఖాధికారి ప్రకాశం జిల్లా కార్యాలయానికి మిగులు ఉపాధ్యాయ సిబ్బంది జాబితా పంపిచారన్నారు. ప్రకాశం జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది నేటికీ కూడా జాబితా విడుదల చేయలేదన్నారు. కేవలం ప్రకాశం జిల్లా మార్కాపురం శివ సాయి ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ముగ్గురు సీనియర్ ఉపాధ్యాయులను 100 కి.మీ. దూరంలో ఉన్న ఏబిఎం ఎయిడెడ్ పాఠశాలకు పూర్వ జిల్లా విద్యా శాఖాధికారి విజయభాస్కర్ 10 వ తేదీన రిలీవ్ అవుతూ ఉపాధ్యాయులను అక్రమ డిప్యుటేషన్ వేశారన్నారు. ఈ డిప్యుటేషన్ ను రద్దు చేస్తూ జిల్లాలో మిగులుగా ఉన్న 300 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ జరపాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.వెంకట్రావు, సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి కొత్త డిఇఒ రమేష్‌ను కోరారు.

బాపట్ల ఖ్యాతిని ప్రపంచానికి చాటిన 'నోరి'

ప్రజాశక్తి - బాపట్ల

ప్రఖ్యాత ఇంజినీరుగా అంతర్జాతీయ స్థాయిలో బాపట్ల పేరు ప్రఖ్యాతులను ఇనుమడింపజేసిన నోరి గోపాలకృష్ణమూర్తి చిరస్మరణీయులని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి. సాయిబాబు తెలిపారు. బాపట్ల వాసి నోరి గోపాలకృష్ణమూర్తి 113వ జయంతి ఫోరం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ నగర్ పురపాలక ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న నోరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి ర్పించారు. అనంతరం సాయిబాబు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో నదులపై డ్యాముల నిర్మాణాల్లో నోరి ప్రధాన భూమిక నిర్వహించారు.ప్రతిష్టాత్మకమైన భాక్రానంగల్ డ్యాం, కోయినా ప్రాజెక్టులను రూపకల్పన చేసి బాపట్ల కీర్తి పతాకాన్ని ఎగురవేశారు. 1910 ఫిబ్రవరి 16న బాపట్లలో జన్మించిన నోరి స్థానిక బోర్డు స్కూల్లో విద్యాభ్యాసం పూర్తి చేసినట్లు తెలిపారు. 1963 లో పద్మశ్రీ, 1972లో పద్మభూషణ్ పురస్కారాలను అందుకున్నట్లు తెలిపారు. ఇండో బంగ్లాదేశ్ జాయింట్ రివర్ కమిషన్, బాంబే మెట్రోపొలిటన్ రీజనల్ అథారిటీల ఛైర్మన్‌గా వ్యవహరించి భారత దేశానికి పలు రంగాల్లో విశిష్ట సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో పటేల్ నగర్ అభివృద్ధి సొసైటీ కార్యదర్శి వెలగా శివరామయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు లక్ష్మీ సుజాత, సాంబయ్య, తోట రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వేను ప్రారంభిస్తున్న సర్పంచ్ బండి శ్రీనివాసులు

భూముల రీ సర్వే ప్రారంభం

ప్రజాశక్తి-గిద్దలూరు

మండలంలోని నరవ పంచాయతీలో డ్రోన్ సహాయంతో భూ సర్వేను గురువారం నరవ సర్పంచ్ బండి శ్రీనివాసులు గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భూముల రీ సర్వేతో భూ యజమానులకు మేలు జరుగుతుందని, ఎప్పటి నుండో పరిష్కారం కానీ భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. పంచాయతీలోని నరవ, బయనపల్లి గ్రామాలలో సర్వే చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విలేజ్ సర్వేయర్ మురళి, వీఆర్ఓ వీర నారాయణ, వార్డు మెంబర్ రామచంద్రుడు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

ఆర్బిఐ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల నిర్వహణలో భాగంగా గురువారం శింగరాయకొండ మండలం శానంపూడి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్బిఐ ఎల్డిఎం షామా, ప్రకాశం డిస్ట్రిక్ట్ యుగంధర్ రెడ్డి పాల్గొని.. మాట్లాడారు. కార్యక్రమంలో శానంపూడి గ్రామ సర్పంచి బల్లికుర బ్రహ్మయ్య, పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్ ఎంపీటీసీ ఆది పోగు మమత అదేవిధంగా సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆర్థిక ఆర్థిక అక్షరాస్యత జిల్లా కోఆర్డినేటర్ అశోక్, కౌన్సిలర్స్ రవి, ప్రభావతి, ప్రసాద్ పాల్గొన్నారు.

నాలుగు శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

ప్రజాశక్తి-పొదిలి

కొత్తగా వచ్చిన దివ్యాంగుల హక్కుల చట్టం-2016 ప్రకారం నగర పంచాయతీ దుకాణాలలో తమకు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలుపరచాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల సంఘం అధ్యక్షులు షేక్ కాలేషా కోరారు. గురువారం స్థానిక నగర పంచాయితీ కార్యాలయంలో కమిషనర్ జోసఫ్ డేనియల్‌ను కలిసి నగర పంచాయితీ పరిధిలోని పంచాయతీ షాపులలో వికలాంగులకు గతంలో ఉన్న మూడు శాతం రిజర్వేషన్లు అమలుపరచకపోగా కొత్త హక్కుల చట్టం 2016 ప్రకారం నాలుగు శాతం రిజర్వేషన్లు అమలుపరచాల్సిందిగా కమిషనర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించి దుకాణాలలో నాలుగు శాతం రిజర్వేషన్‌లను ఖచ్చితంగా అమలుపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బి.వి. నరసింహారావు, ముల్లా మదార్ వలి, దేవేళ్ళ ఆంజనేయులు, సయ్యద్. రజాక్, పంగులూరి శ్రీను పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

సత్యనారాయణరెడ్డి, ఆవుల రాజు

యుటిఎఫ్ గిద్దలూరు మండల అధ్యక్షులుగా ఎం. సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ ఆవుల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా ఎం.పిచ్చయ్య, సభాధ్యక్షులుగా జెఎం. శివప్రసాద్, సభాధ్యక్షురాలుగా బి.అనురాధ, కోశాధికారిగా పిఎ అకీమ్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగామరో 12 మందిని ఎన్నుకున్నట్లు యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎం.సత్యనారాయణరెడ్డి తెలిపారు.

స్పష్టమైన అభిరుచితో లక్ష్యాలను చేరుకోవాలి

కేంద్ర పరిశీలకులు తలూక్ ధర్, మీనన్

ప్రజాశక్తి-పొదిలి

విద్యార్థులు తమ భవిష్యత్తుపై స్పష్టమైన అభిరుచులు కలిగి ఉండాలని.. ప్రధానమంత్రి కార్యాలయం పరిశీలకులుగా వచ్చిన డైరక్టర్ ఆఫ్ ఎక్స్‌పెండేచర్స్ ఆర్కె తలూక్ ధర్, ఆహార శాఖ డిప్యూటీ కమిషనర్ సీతారామ మీనన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రతి విద్యార్థీ తన భవిష్యత్తు గురించి ఉన్న అభిరుచులను, అధ్యాపకులతో పంచుకొని తగిన విధంగా కేరీర్‌ను వృద్ధి చేసుకోవాలన్నారు. ఈ దేశ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని ప్రతి విద్యార్థీ ఉన్నత లక్ష్యంతోనే చదవాలని సూచించారు. ప్రకాశం జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కేరియర్ గైడెన్స్ శిక్షణపై విద్యార్థుల అభిప్రాయాలను వారు తెలుసుకున్నారు. కార్యక్రమంలో వృత్తి విద్యా బోర్డు సెక్రటరీ వెంకారెడ్డి, గుంటూరు ఇంటర్మీడియట్ బోర్డు ఆర్జెడి వివి సుబ్బారావు, ప్రకాశం ఆర్ఐఓ సైమన్ విక్టర్, ప్రకాశం జిల్లా పూర్వపు డిఇఓ విజయభాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎం తారావాణి పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కేంద్ర పరిశీలకులు

ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి-దొనకొండ

మండల కేంద్రంలోని పొదిలి రోడ్డులో ఎల్‌వి.ప్రసాద్ కంటి వైద్యశాలను గురువారంనాడు ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఉషామురళీ, స్థానిక సర్పంచ్ గ్రేస్‌రత్నకుమారి దేవానంద్ మాట్లాడుతూ దొనకొండ ప్రాంత ప్రజలకు ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్యశాల రావటం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ ప్రాంత ప్రజలకు కంటి సమస్యలు ఏవి ఉన్నా దూర ప్రాంతమైన నరసరావుపేట, గుంటూరు, మార్కాపురం వంటి ప్రదేశాలకు వెళ్ళి కంటి పరీక్ష, ఆపరేషన్ నిర్వహించుకోవాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు ఆ సమస్య లేకుండా దొనకొండలోనే వైద్య పరీక్షలు చేయించుకుని ఆపరేషన్ అవసరమైతే మార్కాపురంలో తమ వైద్యశాలలో ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఎటువంటి రుసుము లేకుండా ఫ్రీగా ఓపీ చూడబడునని సంస్థ అడ్మినిస్ట్రేటర్ మహేష్ అన్నారు. కార్యక్రమంలో వైద్యులు ఎన్.జాకోబ్, దేవయ్య, శ్రీనివాస్, టెక్నిషియన్ ఈశ్వరమ్మ, ఆప్టికల్ అసిస్టెంట్ శివక్రిష్ణ, స్థానిక నాయకులు అజయ్‌కుమార్, కోఆప్షన్ గఫార్, పెదన్నపాలెం సర్పంచ్ మిండాల నాగయ్య, ఎంపీటీసీ శ్రీనివాసులు, స్థానిక వైద్యులు మల్లిఖార్జున శర్మ, శివ, వెంకటేశ్వరరెడ్డి, జడ్పీ హెచ్ఎస్ హెడ్‌మాస్టర్ రామాంజనేయులు, విశ్వభారతీ విద్యా సంస్థ కరస్పాండెంట్ మల్లెల రామిరెడ్డి పాల్గొన్నారు.

వైద్యశాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ ఉషామురళి

దేవస్థాన ప్రాంతాల పరిశీలన

ప్రజాశక్తి-సిఎస్.పురం

శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా వచ్చు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు దర్శి డియస్‌పి వి.శ్రీనారాయణస్వామి రెడ్డి, పామూరు సిఐ కె.శ్రీనివాసరావు దేవస్థాన పరిసర ప్రాంతాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి వారిని శేష వస్త్రాలతో సత్కరించి శ్రీస్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పార్కింగ్ ప్లేసులు ఏర్పాటుచేయాలని కోరారు. మహాశివరాత్రి రోజున విచ్చేయు భక్తులు పోలీసు వారికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో భైరవకొన చైర్మెన్ శ్రీ సిద్దు రమణరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులతో ముఖాముఖి

ప్రజాశక్తి-టంగుటూరు

జిల్లా పంచాయతీ అధికారి జీవీ.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో టంగుటూరు పంచాయతీ పారిశుధ్య కార్మికుల సమస్యలపై ముఖాముఖి జరుగుతుందని, కార్మికులందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సర్పంచ్ మద్దిరాల మమత విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మమత మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 'కాఫీ విత్ క్లబ్ మిత్ర' కార్యక్రమాన్ని టంగుటూరులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి డిపిఓ నారాయణరెడ్డితో పాటు ఈఓపీఆర్డీ నర్రా జగదీష్‌బాబు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు హాజరవుతున్నందున పారిశుధ్య కార్మికులు తమ సమస్యలను అధికారులకు వివరించి పరిష్కరించుకోవాలని సర్పంచ్ మద్దిరాల మమత సూచించారు.

క్షతగాత్రులకు 'ఉగ్ర' పరామర్శ

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

పరామర్శిస్తున్న ఉగ్ర నరసింహారెడ్డి

బుధవారం వివాహ కార్యక్రమానికి వెళ్లి వస్తూ కారు టైరు పంచర్ కావడం వల్ల జరిగిన ప్రమాదంలో హనుమంతునిపాడు మండలం దాసల్లపల్లి గ్రామానికి చెందిన గట్ల కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం క్షత్రగాత్రులను పరామర్శించి.. వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆయన వెంట శ్యామల వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, కూడాలి రోశయ్య ఉన్నారు.

సాంబయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే స్వామి

బబ్బూరి సాంబయ్య కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం, చినవెంకన్నపాలెం గ్రామానికి చెందిన టిడిపి సభ్యుడు బబ్బూరి సాంబయ్య దశదిన కర్మలో గురువారం నాడు కొండపి శాసనసభ్యుడు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పాల్గొని.. నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వసంతరావు, గుండపనేని రామూర్తినాయుడు, దామా మురళి, దామా శ్రీహరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మొదటి బహుమతి అందుకుంటున్న నాగార్జునరెడ్డి

మైలేజి చెకప్ పోటీలు

ప్రజాశక్తి-మార్కాపురం

ద్విచక్ర వాహనాల్లో మేటిగా రాణిస్తున్న 'హీరో'... మేలేజి ఇవ్వడంలోనూ రియల్ హీరోగా నిలిచిందని మార్కాపురంలోని సాయి కిరణ్ మోటార్స్ (హీరో షో రూమ్) అధినేత రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక షో రూమ్ వద్ద గ్లామర్ ఎక్స్‌టిఇసి మైలేజి చెకప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 19 మంది గ్లామర్ ద్విచక్ర వాహనాల యజమానులు పాల్గొన్నారు. అందులో లీటరు పెట్రోలుకు పెద్దారవీడు గ్రామానికి చెందిన తమ్మినేని నాగార్జునరెడ్డి వాహనం 119.8 కిలో మీటర్లు రావడం జరిగింది. దీంతో మొదటి బహుమతిని నాగార్జునరెడ్డి అందుకున్నారు. రెండవ స్థానంలో వినుకొండ నాగేశ్వరరావుకు చెందిన వాహనం లీటరు పెట్రోలుకు 118.4 కిలో మీటర్లతో రెండవ బహుమతిని దక్కించుకోవడం జరిగింది. మూడవ స్థానంలో లక్ష్మి నరసింహా బైక్ లీటరు పెట్రోలుకు 80.1 కిలో మీటర్లతో నిలిచారు. విజేతలకు బహుమతులను హీరో షో రూమ్ అధినేత జి.రమణారెడ్డి అందజేశారు.

పశుపోషణపై అవగాహన

ప్రజాశక్తి-ముండ్లమూరు

హెచ్‌డిఎఫ్‌సి, ఎఫ్‌ఆర్‌డిపి ప్రాజెక్టు సహకారంతో పశుపోషణపై అవగాహనా కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముండ్లమూరు పశువైద్యురాలు డాక్టర్ విజయలక్ష్మీ, రీసోర్స్‌పర్సన్ హాజరయ్యారు. రైతులకు పశుగ్రాసాల అభివృద్ధి, క్రమబద్ధీకరణ, మరియు దాని ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో బైఫ్ సంస్థ నుండి ఎపిఒ వెంకటేష్, ఏఐ టెక్నీషియన్ వి.ఇస్సాక్, పాడి రైతులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న మనోజ్‌కుమార్

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

హిందూస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గృహమిత్ర పథకంలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. గురువారం స్థానిక సాయినాథ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేషన్ నెల్లూరు సేల్స్ ఏరియా అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ మునగాల మనోజ్‌కుమార్ ద్వారా అందజేశారు. రెండవ బహుమతి చంద్రపాడుకు చెందిన బి సుబ్బిరామిరెడ్డికి సెల్‌ఫోన్‌ను, మూడో బహుమతిగా మువ్వావారిపాలెంకు చెందిన బక్కాకుమారికి ఎలక్ట్రిక్ ఓవెన్‌ను అందజేశారు. కార్యక్రమంలో సాయినాథ గ్యాస్ ఏజెన్సీ యజమాని ఏ స్వర్ణలత, ప్రతినిధి కె.శేషారావు పాల్గొన్నారు.

ఉత్తమ యాజమాన్య పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి-కొండపి

మాట్లాడుతున్న రామారావు

కొండపి పొగాకు బోర్డు వేలం పరిధిలోని ఆదర్శగ్రామమైన కొండపి మండలం, గుర్రపడియ గ్రామంలో పొగాకు సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు ఆకురెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్, గ్రేడింగ్ అనంతరం పొగాకు నిర్వహణ, పొగాకేతర అన్య పదార్థాలను తొలగించటంపై పొగాకు రైతులకు గురువారం నాడు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపి పొగాకు వేలం నిర్వహణాదికారి ఎస్.రామారావు మాట్లాడుతూ ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా అధిక దిగుబడులు, నాణ్యమైన పొగాకును పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ గ్రేడింగ్ అదికారి టి.సాయికుమార్, ఐటిసి శాస్త్రవేత్త డాక్టర్ పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నత్తనడకన పైపులైన్ పనులు

- తాగునీటికి ప్రజల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని మల్లవరప్పాడు గ్రామస్తులు తాగునీటికి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. అరకొర పనులతో ఇబ్బందులు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి గ్రామంలో తాగునీటి వనరులు ఉన్నాయి. అయితే తాగునీటి సరఫరా గురించి పాలకులు, అధికారుల పట్టించుకోలేదు. గ్రామస్తుల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం గతంలో అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా గత ఏడాది జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ. 10 లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో మల్లవరప్పాడు పంచాయతీ పరిధిలోని శివపురం సమీపంలోని చెన్నకేశవులు చెరువు నుంచి పైపులైను ద్వారా గ్రామంలోని 40 వేల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం గల ఓహెచ్ఆర్ ట్యాంకుకు తరలించి గ్రామస్తులకు తాగునీటిని అందించేలా ప్రణాళిక రూపొందించారు. అయితే పైపులైను, గ్రామంలోని ట్యాంకుకు సరఫరా చేసే తాగునీటి పైపులైను పనులు నత్తనడకన సాగుతున్నాయి. కేవలం 2 కిలోమీటర్ల మేర రోడ్డు మార్జిన్ లో గాడి తీసి పైపులైను వేసే పనులు ఐదు గత 5 నెలలుగా ఆగి సాగుతున్నాయి. గ్రామస్తుల తాగునీటి ఇబ్బందులను దష్టిలో ఉంచుకొని పని చేస్తే కేవలం నెల రోజుల లోపే పూర్తి కావాల్సిన ఈ పనులు పంచాయతీ పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ నిరాసక్తి తో మందగించాయి.

పైపులైన్ కోసం జెసిబి ద్వారా తీస్తున్న కాలువ

ఈ నెలాఖరు నాటికి పైపులైను పనులు పూర్తి

ఎ సుబ్బారావు, ఎఇ, ఆర్‌డబ్ల్యుఎస్

చెన్నకేశవులు చెరువు నుంచి మల్లవరప్పాడు, శివపురం గ్రామాలలోని ట్యాంకులకు నీరు ఎక్కించే పైపులైన్ పనులు ఈ నెలాఖరు నాటికి పూర్తి అవుతాయి. అయితే ఇవి కేవలం తాత్కాలిక పనులు మాత్రమే. శాశ్వత నీటి పరిష్కారానికి నిధులు లేవు. మరో రూ.20 లక్షలు మంజూరైతే గ్రామంలోని ఇంటింటికీ కుళాయి వేసి తాగునీరు సరఫరా చేయవచ్చు. అయితే నిధులు అందుబాటులో లేవు. మంజూరైన రూ10 లక్షలతో ఓహెచ్ఆర్ ట్యాంకుకు పైపుల ద్వారా నీరు ఎక్కిస్తాం. ప్రస్తుతానికి ట్యాంక్ కిందనే కుళాయిలు ఏర్పాటు చేసిన గ్రామస్తులందరూ ట్యాంకు వద్దకు వచ్చి మంచినీటిని తీసుకెళ్లేలా ప్రణాళికలు తయారు చేశాం.

రాష్ట్రంలో వికలాంగులకు రక్షణ లేదు

ప్రజాశక్తి-బాపట్ల

మాట్లాడుతున్న ఆదిశేషు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నివాస ప్రాంతంలోనే వికలాంగులకు రక్షణ లేదని భావపురి వికలాంగుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు, జనసేన నాయకులు గోగన ఆదిశేషు ఆందోళన వ్యక్తం చేశారు. గురు వారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లిలో అంధురాలు రాణి హత్య జరిగి ఆరు రోజులైనా ముఖ్యమంత్రి స్పందించకపోవడం దారుణ మన్నారు. రాణి అత్యాచారానికి హత్యకు దారి తీసిన పరిణామాలపై ముఖ్యమంత్రి స్పందన కరువైందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాక రాష్ట్రంలో వికలాంగ మహిళల పై దాడులు, లైంగిక వేధింపులు, అత్యాచారాలు పెరిగినట్లు తెలిపారు. రాణి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి , దేవ రెడ్డి, శ్రీనివాసరావు, వికలాంగులు పాల్గొన్నారు.

ఆ ఫ్లెక్సీలు తొలగించరా..!

ప్రజాశక్తి- సంతమాగులూరు

రాష్ట్రంలో శాసనమండలి ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో అధికారులు హడావుడిగా పలు కార్యక్రమాలను నిలిపి వేశారు. రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు తొలగించాల్సి ఉంది. అధికార పక్షం, ప్రతిపక్షం అని తేడా లేకుండా అన్ని ఫ్లెక్సీలు తొలగించాల్సిఉంది. అయితే అడ్డరోడ్డు జంక్షన్, ఏల్చూరు, కొమ్మాలపాడు, జాతీయ రహదారి, బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అధికార పార్టీకి చెందిన ఫ్లెక్సీలను తొలగించలేదు. ప్రతిపక్ష పార్టీ వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మాత్రమే



అధికారులు తొలగించని ఫ్లెక్సీ

తొలగించారు. అధికార పార్టీ నాయకుల ఫ్లెక్సీలు తొలగించక పోవడం వల్ల పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతస్థాయి అధికారులు స్పందించి అధికారి పార్టీ నాయకుల ఫ్లెక్సీలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుద్యోగుల పేర్లు నమోదు చేయాలి

ఎంపిడిఒ రామకృష్ణ

ప్రజాశక్తి- జరుగుమల్లి

సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

35 సంవత్సరాలలోపు నిరుద్యోగుల పేర్లను ఆన్‌లైన్‌లో స్కిల్ హబ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో నమోదు చేయాలని ఎంపిడిఒ పి.రామకృష్ణ తెలిపారు. ఆన్‌లైన్‌లో స్కిల్ హబ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో పేర్లు నమోదు చేసుకోవడం ద్వారా వారికి ఇష్టమైన సేవలను ఎన్నుకోనేందుకు వీలు ఉంటుందన్నారు. మండల పరిధిలోని పైడిపాడు, రెడ్డిపాలెం గ్రామ సచివాలయాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఎన్‌డిజి సర్వేలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులకు ఆధార్ అప్‌డేట్ చేయాలని సూచించారు. 6 నుంచి 19 సంవత్సరాల లోపు వారికి వెల్‌ఫేర్ అసిస్టెంట్లు ఆధార్ అప్ డేట్ చేయాలన్నారు. గర్భిణుల ఆరోగ్య వివరాలను ఎఎన్ఎంలు నమోదు చేయాలన్నారు. వాలంటీర్లు ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని వేగవంతం చేసి 90 శాతం పూర్తి చేయాలన్నారు. అనంతరం పైడిపాడు, రెడ్డిపాలెం గ్రామాలలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు రవి, చంద్రకళ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంతమాగులూరు : సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి రాజేష్ హెచ్చరించారు. మండల పరిధిలోని కుందుర్రు గ్రామ సచివాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ రికార్డులు, ఉద్యోగుల హాజరును పరిశీలించారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగస్తులు క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు. ఉదయం 9-30 గంటలకే విధులకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆనంద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఆస్తుల లీజుపై

ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి- అద్దంకి

మాట్లాడుతున్న విజయభాస్కర్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు అద్దంకి ఆర్‌టిసి బస్టాండ్‌ను పిపిపి విధానం ద్వారా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించనున్నారు. అందులో భాగా ఆర్‌టిసి బాపట్ల జిల్లా ప్రజా రవాణా అధికారి కె.విజయ భాస్కర్ రెడ్డి, ప్రకాశం జిల్లా ఒంగోలు ఎఒ వెంకటేశ్వర్లు, అద్దంకి డిపో మేనేజర్ బి రామమోహన్‌రావు ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమం గురువారం సేకరించారు. ఈ కార్యక్రమంలో డిపో ఆవరణలో లీజు చెల్లించి అద్దెకుంటున్న షాపుల యజమానులు శివయ్య, శ్రీనివాసరావు, సూర్య నారాయణ, వివిధ షాపుల యజమానులు, అద్దంకి పట్టణ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపిటిఒ విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలోని 420 బస్‌స్టేషన్లలో 100 బస్‌స్టేషన్లను పిపిపి విధానంలో ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలో అద్దంకి బాపట్ల బస్ స్టేషన్ ఈ పరిధిలో ఉందన్నారు. నూతన డిజైన్ ప్రకారం కొత్త బస్టాండ్ కట్టించి బస్సులు లోపల తిరుగుటకు తాము సూచించిన స్థలాన్ని వదిలి పెట్టాల్సి ఉందన్నారు. బస్టాండ్ ప్రస్తుతం షాపుల నుంచి ప్రతినెలా వస్తున్న పది లక్షల ఆదాయాన్ని తమకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రకారం 33 సంవత్సరాల లీజుకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కొంత పర్సంటేజి పెంచనున్నట్లు తెలిపారు. నియమ నిబంధనలు పేపర్ రూపంలో ఇవ్వాలని అద్దంకి పట్టణ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు కోరారు. అలా చేయడం విర్యుమని అధికారులు తెలిపి మరోసారి సమావేశం నిర్వహిస్తామని చెప్పి సమావేశాన్ని ముగించారు.

ఏకాగ్రతతో నియంత్రణ శక్తి

ప్రజాశక్తి-టంగుటూరు

ఏకాగ్రతతో ఆత్మస్థైర్యం, నియంత్రణ శక్తిని పొందవచ్చని ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ క్రాంతి ఎర్రంశెట్టి తెలిపారు. స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో మెడిటేషన్‌లో భాగంగా హర్ ఘర్ కా ధ్యాన్ పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతి బిటెక్, పాలిటెక్నిక్ విద్యార్థులకు మెడిటేషన్, దాని వల్ల కలిగే ప్రయోజనాలను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ జివికె.మూర్తి, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ జి.కోటిరెడ్డి, స్టూడెంట్స్ డీన్ ఆర్. వీరాంజనేయులు, ఎఒ ఎం.రమణబాబు, వివిధశాఖల విభాగాధిపతులు, ఎన్‌సిసి ఎఎన్ఒ ఎ.వృధ్వీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరునాళ్లకు ఏర్పాట్లు : సిఐ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల మండలం అప్పికట్ల గ్రామ శివారు జిబిసి రోడ్డులోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు రూరల్ సిఐ జి. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో గురువారం సిఐ మాట్లాడారు.ఈ నెల 18 ,19 తేదీల్లో నిర్వహిస్తున్న స్వామి వారి కళ్యాణం, రథోత్సవం ప్రశాంతంగా జరిగేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాల్లో పాల్గొనేలా జాగ్రత్తలు తీసు కున్నామన్నారు.పోలీసు నిఘా వ్యవస్థ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుందని తెలిపారు.

ప్రసాద్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

ప్రసాద్‌కు మాజీ ఎమ్మెల్యే ఉగ్ర పరామర్శ

కనిగిరి : కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని తిరుపతి నాయుడు పిఎగా గతంలో పనిచేసిన ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. అందులో భాగంగా ప్రసాద్‌ను ఆయన నివాసంలో టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గురువారం పరామర్శించారు. ప్రసాద్‌ను పరామర్శించిన వారిలో టిడిపి నాయకుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అబ్దుల్ సత్తార్

పాఠశాలలో జాయింట్ డైరెక్టర్ తనిఖీ

చీరాల : మండల పరిధిలోని దేవినూతల పాఠశాలను జిల్లా జాయింట్ డైరెక్టర్ అబ్దుల్ సత్తార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులు, పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతోకొద్దిసేపు మాట్లాడారు. పాఠశాలలోని సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలకు హాజరైన నాయకులు

వ్యకాస జాతీయ మహాసభల్లో జిల్లా నాయకులు

ప్రజాశక్తి-కొండపి

వ్యవసాయ కార్మిక సంఘం 10వ జాతీయ మహాసభలు పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్కత్తాలో ఈ నెల 15 నుండి 18వరకు జరుగుతున్నాయి. ఈ సభలకు దేశంలోని 28 రాష్ట్రాల నుండి 700 మంది ప్రతినిధులు హాజరయ్యారని ఆంధ్రప్రదేశ్ నుంచి 50 మంది , ప్రకాశం జిల్లా నుండి నలుగురు.. కంకణాల ఆంజనేయులు, నెరుసుల వెంకటేశ్వర్లు, కెజి మస్తాన్, ఊసా వెంకటేశ్వర్లు హాజరయ్యారు. దేశ వ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు ఎదుర్కొటున్న సమస్యల మీద వ్యవసాయ రంగం సంక్షోభం మీద ఈ మహాసభలో చర్చించబోతున్నట్లు వారు తెలిపారు. సమస్యలపై దేశ వ్యాప్త పోరాటాలకు వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల్లో ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

ఓటర్లను ప్రభావితం చేసే

మద్యం, బహుమతుల పంపిణీని అరికట్టాలి

- ఎన్నికల ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెం: 9505046500 ఏర్పాటు - కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

శాసనమండలి ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేసే ధనం, మద్యం, ఇతర బహుమతులు పంపిణీని అధికారులు పూర్తిగా అరికట్టాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కె. విజయకష్ణన్ ఆదేశించారు. శాసనమండలి ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభం కావడంతో జిల్లా ఎస్.పి., జిల్లా సంయుక్త కలెక్టర్ లతో స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో అత్యవసర సమావేశం నిర్వహించారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛా యుత వాతావరణంలో తమ ఓటుహక్కు వినియోగించుకునే అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా శాసనమండలి ఎన్నికలు జరగాలన్నారు. ఇందుకోసం ఎన్నికల మార్గదర్శకాలను అధికారులు అనుసరించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ఎట్టిపరిస్థితులలోనూ ఓటర్లను ప్రభావితం చేయకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం బాపట్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజలనుంచి ఫిర్యాదులు స్వీకరించడానికి సి.ఎమ్.సి.ఆర్. (కంప్లెయింట్స్ మానిటిరింగ్ కంట్రోల్ రూమ్) మరియు కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. 24 గంటలపాటు కాల్ సెంటర్ పనిచేస్తుందని, ఈ నెల 17వ తేదీ నుంచి "టోల్ ఫ్రీ నెం : 95050 46500" అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారిగా చీరాల ఆర్డీఓ సరోజిని వ్యవహరిస్తారన్నారు. ఈ నెల 23వ తేదీతో నామినేషన్ల స్వీకరణ గడువు ముగుస్తుందన్నారు. శాసనమండలి ఎన్నికలకు 200 మంది పోలింగ్ సిబ్బందిని తక్షణమే నియమించాలని కలెక్టర్ విజయకష్ణన్ తెలిపారు. ఎన్నికల పర్యవేక్షణ కోసం 13 ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని, శుక్రవారం నుంచి ఆ బందాలు ఎన్నికల విధుల్లో ఉంటాయన్నారు. ఎమ్.సి.సి. (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్) కోసం 13 టీములు నియమించామన్నారు. ముఖ్యంగా 13 మండలాలలోని చెక్ పోస్టుల వద్ద స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీములు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి.ని కలెక్టర్ ఆదేశించారు. అలాగే శాంతిభద్రతల స్థాపన కోసం మండలాల వారీగా ప్రత్యేక టీములను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే ఎక్సైజ్ మరియు స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో టీములు మూడు, ఆడిట్ టీమ్ నియమించామన్నారు. ఎన్నికలు జరిగే 13 మండలాలకు నియమించిన నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి సమర్థంగా అమలు చేయడానికి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. శాసనమండలి ఎన్నికల కోసం బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలను అధికారులు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ బూతులలో కనీస సౌకర్యాలు ఏర్పాటుపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పోలీస్ అధికారులతో ప్రత్యేక బందాలను నియమించాలన్నారు. ఆయా మండలాలలో నిఘా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీలలో కమిటీలు ఏర్పాటు చేసుకునే బాధ్యత ఎమ్.పి.డి.ఓ. లదేనన్నారు. మున్సిపాలిటీలకు ప్రత్యేక కమిటీలను ఆయా కమిషనర్లు నియమించుకోవాలన్నారు. ఎన్నికలు సజావుగా సాగడానికి ప్రణాళికలు రూపొందించుకుని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు.

మానవత-నైతికతపై ప్రచారం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మానవత-నైతికత రాష్ట్ర వ్యాప్త ఉద్యమంలో భాగంగా జమాఅతె ఇస్లామీ హింద్ యర్రగొండపాలెం మహిళా విభాగం ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలో గురువారం మహిళలకు కరపత్రాలు పంపిణీ చేశారు. మానవత్వం, నైతికత విలువలు సమాజానికి ఎంత అవసరమో ఇస్లాం నేర్పే మానవతా, నైతికత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం జమాఅతె ఇస్లామీ హింద్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్, జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర దావాహ్, కమిటీ మెంబర్ ఖుర్షీద్ బేగం, కార్యకర్తలు షకీలా, ముబీనా, జైనాబ్ పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-దరిశి

తాళ్ళూరు మండలం, బొద్దికూరపాడు గ్రామ సచివాలయంలో ఒంగోలుకు చెందిన బెతూన్ నర్సింగ్‌హెూమ్ వైద్యులు డాక్టర్ సందీప్ ప్రసాద్, టి.స్వాతి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి విశేషస్పందన వచ్చింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్యాంసన్, ఉపసర్పంచ్ పులి ప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ బెతూన్ నర్సింగ్ హెూమ్ వైద్యులు ఉచితంగా వైద్యపరీక్షలు చేసి.. మందులు పంపిణీ చేయడం అభినందనీయమని కొని యాడారు. కార్యక్రమంలో ఎంపిటిసి బాలకోటయ్య, డిహెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, యోగిరెడ్డి, క్రిష్ణారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు

బాధితులకు అండగా ఉంటా..: మంత్రి సురేష్

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో ఇటీవల మిరప కోత కూలీలుగా వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సుంకరి చిన్న శ్రీను కుటుంబాన్ని గురువారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆది మూలపు సురేష్ పరామర్శిం చారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బీమా నగదును వెంటనే మంజూరు చేయాలని డిఆర్‌డిఏ పీడీ బాబురావుతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశించారు. అలాగే వారి కుటుంబానికి ఏదో రకంగా పనులు కల్పించి సాయ పడతానని చెప్పారు. అనంతరం అదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సలు పొందుతున్న కాయకాకుల బాదరమ్మ, తాళ్లూరి పున్నమ్మలను పరామర్శించారు. వారికి కూడా భరోసా కల్పించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సుంకరి చిన్న శ్రీను కుటుంబానికి తన సొంత నిధులు రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందిస్తాన్నారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ. 20 వేలు, స్వల్ప గాయలైన వారికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, వైస్ ఎంపిపి ఆదిశేషు, తహశిల్దార్ కె రవీంద్రారెడ్డి, వైసిపి నాయకులు దండా బాదర్‌రెడ్డి, దగ్గుల కాశిరెడ్డి, సాయికృష్ణ, వైసిపి సోషల్ మీడియా నియోజకవర్గ కో కన్వీనర్ షేక్ ఖాసింబాషా తదితరులు పాల్గొన్నారు.

శివాలయ ముఖ ద్వారం ప్రారంభం

త్రిపురాంతకం: నూతనంగా నిర్మించిన శివాలయ ముఖ ద్వారాన్ని రాష్ట్ర పురపాలక, ప్టణాభివద్ధిశాఖ మంత్రి డాక్టర్ అడిమూలపు సురేష్ ప్రారంభించారు. ఈ కార్ర్యమాన్ని గురువారం ఆలయ అర్చకులు విశ్వం ప్రసాద్ శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మంత్రి సురేష్ పూజలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ముఖ ద్వారము ప్రారంభించారు.ఈముఖ ద్వారానికి అయిన 31 లక్షల రూపాయలు మంత్రి తన స్వంత నిధులతో నిర్మించారు.ఎన్నో ఏళ్లగా అనేకమందికి వివరించిన మంత్రి చొరవతో జరిగినది ఆలయ నిర్వాహకులు,మండల ప్రజలు దన్యవాదాలు తెలిపారు.అనంతరం మహా శివరాత్రి మహోత్సవముల మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈఓ చెన్నకేశవ రెడ్డి, ఆలయ చైర్మన్ పబ్బిశెట్టి వెంకట పద్మజ మల్లికార్జున, యంపిపి కోట్ల సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, మండల కన్వీనర్ పొలిరెడ్డి,కో కన్వీనర్ ఎల్లారెడ్డి, మాజీ ఎంపిపి అల్ల అంజిరెడ్డి, వైసిపి నాయకులు వెంకట పిచ్చయ్య, సాయపనేని సుబ్బారావు, గోపాల్ రెడ్డి, రంగబాబు, శిరసాని కష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివాలయ ముఖ ద్వారాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సురేష్